బైబిల్ దేవుని చేత ప్రేరేపించబడిన దేవుని వాక్కు అని యేసు ప్రభువు దేవుని కుమారుడని మనం నమ్ముతాము. లోకములు ఆయన వలన సృష్టించబడినవి అని మనం నమ్ముతాము, ఆదాము, హవ్వలు దేవునిచే సృజించబడి దేవుడు వారిని భూమిని లోబరచుకోమన్నడని మనం నమ్ముతాము, యేసుప్రభువు రోగులని స్వస్థపరచారని మనం నమ్ముతాం యేసుప్రభువు తన శిష్యులకు తాను చేయు క్రియలు, వారు కూడా చేయగలరని చెప్పాడని మనం నమ్ముతాం. మనం వాక్యపు విద్యార్ధులుగా అనేక విషయాలను నమ్ముతాం.

### అయితే ఇది విశ్వాసమా :

మనం మనస్సుతో నమ్మేదాని కన్న విశ్వాసం మించినది. విశ్వాసమనేది పరిశుద్ధాత్మ ప్రత్యక్షత వలన కలుగుతుంది. దేవుడు తన వాక్కు ద్వారా వ్యక్తిగతంగా మాట్లాడిన మాట ఈ యొక్క ప్రత్యక్షతతో విశ్వాసం మన ఆత్మలోనికి ప్రవేశిస్తాడు. అప్పుడు మనం మన హృదయంతో నమ్ముట ప్రారంభిస్తాం.

రోమా 10 : 8 ప్రత్యక్షత వలన ఈ మాటలు మన హృదయములోనికి వస్తాయి రోమా 10 :9,10 విశ్వాసం అంటే మెదడుతో నమ్ముట కాదుగాని హృదయము తో నమ్ముట. విశ్వాసము అంటే మనం నమ్మేదానిని క్రియలతో కలిగి ఉండుట. విశ్వాసం యొక్క ఋజువు ఏమంటే లోబడి పనిచేయాలి. అపోస్తులుడైన యాకోబు ఏమి వ్రాసాడంటే యాకోబు 2 :14

సరి యైన పని లేక, అనుకూలమైన పని విశ్వాసం ఎప్పుడు అనుకూలమైన పనితో ముడిపడి ఉంటాది యాకోబు దీనిని పనులని పిలుస్తాడు. ఈ యొక్క లేఖన బాగాలలో క్రియలు అనే పదానికి ప్రత్యేకముగా పనులు అని చదవండి. యాకోబు 2 : 17-26 నిజాయితీ పరీక్ష మనం నమ్ముతున్న అని చెప్పేదానిని క్రియారూపకంగా పనులుగా పెట్టకపోతే అప్పుడు అది తలతో (మెదడు) నేర్చుకున్న జ్ఞానమని తెలిసిపోతుంది విశ్వాసమనేది ప్రత్యక్షత ద్వారా మన ఆత్మలోని కలుగుతుంది. ఎప్పుడైతే దానిని మన హృదయంతో నమ్ముతామో దానికి అనుకూలమైన క్రియలు చేయుట ద్వారా మనం పొందిన విశ్వాసానికి రుజువుగా ఉంటాది. మన నాయకులను వెంబడించుట.

## యేసుప్రభువు :

క్రియల లోనికి నడిపించే విశ్వాసపు ఉదాహరణలతో లేఖన భాగంనిండి ఉంది. గాని మనకు గొప్ప మాదిరి యైన యేసు ప్రభువుతో ప్రారంభించుదాము. ఆయన మీతో చెప్పునది చేయుడి యోహాను 2 అధ్యాయములో ప్రభువు చేసిన మొట్టమొదటి అద్భుతము వ్రాయబడినది అది కానాను వివాహం విందులో నీళ్ళను ద్రాక్షారసంగా మార్చుట.

మరియమ్మ పనివారితో ఏమని చెప్పింది. ఆయన మీతో చెప్పునది చేయుడి అని చెప్పెను. హాయేసు ప్రభువు ఆపనివారికి కొన్ని పనులు ఆదేశించెను. ఆ బానలు నీళ్ళతో నింపి, ఇప్పుడు మంచి విందు ప్రధాని యొద్దకు తీసుకొని పొండని చెప్పెను.

ఆ నీళ్ళు ద్రాక్షరసంగా ఎప్పుడు మరినది అనే విషయము నాకు ఆశ్చర్యాన్ని కలుగు చేస్తుంది. వాళ్ళు అంతా బానలను నీళ్ళతో నింపు చున్నప్పుడు, విందు ప్రధాని యొద్దకు తీసుకు వెళ్ళుచున్నప్పుడు. ప్రకృతి మండలములో ఆ పని బుద్ధిహీనంగా ఉన్నను. వాళ్ళు యేసుప్రభువు మాటకు విధేయత చూపించుటవలన అద్భుతము జరిగింది.

చెయ్యి చాపమనెను. యేసు ప్రభువు ఊచచెయ్యి గలవానిని చూచినప్పుడు ఆయన చెప్పక పని చాలసులువ అయినది ప్రకృతి సంబంధముగా అది అసాధ్యమేగాని విశ్వాస గడియలో చాల సులువైనది. మత్తయం 12 :10,13

నీ పరుపు ఎత్తుకొని నడువుము, కొంతమంది స్నేహితులు వాళ్ళ పక్షవాతంగల స్నేహితుని స్వస్థత పొందడానికి యేసు దగ్గరకు తీసుకొని రాలేకపోయిరి. గాని వారు యేసు స్వస్థతాశక్తి గురించి వినిరి. వాళ్ళు ఆ స్వస్థత శక్తిని ఎంతగా నమ్మారంటే ఇంటి పైకి వెళ్ళి, పై కప్పును తెరచి, తమ స్నేహితుని యేసు వద్దనుంచిరి అప్పుడు యేసు ప్రభువు ఏమి చేసారు. లూకా 55:20,24-25 యేసు ప్రభువు వారి యొక్క విశ్వాసాన్ని ఏ రీతిగా చూసారు. ఆయన వారి యొక్క క్రియలను చూసారు. ఆ క్రియలే వారి విశ్వాసము గా కనబడెను.

**శిష్యులు :**

అయినను మీ మాట చొప్పున లూకా 5 :4-5 సీమోను ఒక చేపలు పట్టు జాలరి యేసు ప్రభువు వారు ఒక వడ్రంగి ఒకవేళ సీమోను ప్రకృతి సంబంధముగా చూస్తే వల వేసేవాడు కాదు, చేపలు పట్టు విషయములో సీమోనుకు యేసు ప్రభువు కన్న అధికమైన జ్ఞానం ఉంది అయినను యేసు ప్రభువు మాటవిని, లోబడి వలవేసెను.

విశ్వాసము అంటే, యేసుమాట విని దాని ప్రకారం చేయుట. ఈ రోజు దేవుడు మనతో మాట్లాడుచున్నాడు. ఆయన మనకు స్వస్థత అభివృద్ధిని తెచ్చే మార్గాలను బోధించుచున్నారు. అపోస్తులుల కార్య గ్రంథములో మొట్ట మొదటి స్వస్థత శిష్యులు విశ్వాసముతో అడుగు ముందుకు వేయుట మనం చూస్తూన్నాం వారు ప్రభువు యొక్క ఉదాహరణ పాటించిరి. అపోస్తు 3 : 6-8

## యెరికో యొక్క గోడలు :

ఇశ్రాయేలు ప్రజలు వాగ్దాన దేశభూమిలో అడుగు పెట్టగానే, బలమైన ప్రాకారముతో ఉన్న యెరికో గోడలు వారికి ఎదురుగా నిలబడెను, అప్పుడు దేవుడు యెహోషువా తో ఏమని చెప్పెను. యెహోషువా 6 : 2 ఇప్పుడు ఒక నిముషము ఆగండి అది ఒక బలమైన ప్రాకారం ఆ గోడ ఎంతో బలంగా ధృడంగా ఉంది. లోపల సైనికులు ముట్టడి వేసి సిద్ధంగా ఉన్నారు. గాని దేవుడు యెరికోను మీచేతికి అప్పగించియున్నానని చెప్పెను ఆ భూత (జరిగిపోయిన) కాలంలోనిది నేను ఇప్పుడు మీకు అప్పగించియున్నాను.

ప్రకృతి సంబంధముగా ఆలోచించితే అసలు జ్ఞానము లేని ఆలోచనలను దేవుడు చేయమని చెప్పెను ఆరు దినాలు కోట చుట్టూ తిరిగి స్థావరానికి తిరిగి రావాలి, ఏడవ రోజు పట్టణం చుట్టూ తిరిగి వస్తే ప్రాకారము కూలి పోవును. ఇప్పుడు యెహోషువా ఒక నిర్ణయము తీసుకోవాలి. అతడు దేవుని ఆజ్ఞ ప్రకారము నడుచుకుంటాడు. హాఅతడు దేవుని మాట చొప్పున నడచుకోని అతని దగ్గర ఉన్న సైనికులందరిగా ఆమాట ప్రకారమే నడవమని చెప్పుతాడా. అతడు ఆ ప్రకారమే చేసెను గోడలు పడిపోయెయని సంగతి మనకు కూడా తెలుసు.దేవుడు మనకి ఈ రకమైన వాగ్దానము యిచ్చెను ఫిలిప్పీ 4 : 19

ఒక వేల నీకు ఆర్ధిక సంబంధమైన యిబ్బందులు ఉంటే దేవుని యొక్క ఆజ్ఞ కొరకు లేదా ఏమి చేయాలని అడిగి ఆయన చెప్పిన విధముగానే ఆ పనిని చేయుము ఆయన మాట్లాడిన దానిని హృదయ పూర్వకముగా నమ్మితే మనం విధేయతతో ఆ పనిని జరిగింస్తాం.

## యోర్థాను నదిలో నయమాను :

నయమాను సిరియా దేశపు సైన్యాధిపతి అతని యొద్ద ఇశ్రాయేలియుల చిన్నది బానిసగా ఉ

న్నది. ఆ చిన్నది, నయమానుకు ఉన్న కుష్ఠరోగం కోసం వినినప్పుడు తాను ఇశ్రాయేలీయుల దేశములో ఉన్న ప్రవక్త కుష్టురోగమును కూడా బాగుచేయగలడని చెప్పెను. నయమాను యొక్క హృదయములో నమ్మిక పుట్టింది కాబట్టి అతడు ఇశ్రాయేలీయుల దేశమునకు ప్రవర్తయైన ఏలీయాను చూచుటకు ప్రయాణమాయెను. అతడు తన యొక్క రథ రౌతులతో పనివారితో కలసి వచ్చి గొప్ప మర్యాదతో ఆహ్వానించబడవలెనని ఎదురు చూచెను. గాని అక్కడ ఏమైనది.?

నయమాను తన రథ రౌతులతో వెళ్ళి ఎలీషా యింటిముందుగా నిలిచెను. ఏలిషా తన పనివానితో యొర్ధాను నది వద్దకు వెళ్ళి ఏడు మార్లు స్థానం (మునిగితే) చేస్తే నీ ఒళ్ళు శుద్ధిగా అవుతారని చెప్పమన్నారు. 2 రాజులు 5 : 11-14

నయమాను ఒక గొప్ప వ్యక్తిగాబట్టి తన్ను తాను తగ్గించుకుని యొర్ధాను లో ఏడు మారులు మునిగాడు అనేది అంత సులువైన పని కాదు. అది ఖచ్చితముగా ఎలాంటి అర్థం లేని పని, దేవుడు అతడు అనుకున్న రీతిలో అతనికి జవాబు యివ్వలేదు. అందుని అతడు కోపము తెచ్చుకొని యింటికి బయలుదేరెను గాని ఎప్పుడైతే దేవుని మాట విని, ఆమాట చొప్పున యొర్ధానులో ఏడు మారులు మునిగినాడో స్వస్థత పొందెను.

## మంచి విశ్వాసపు పోరాటాన్ని పోరాడుము :

బైబిల్ గ్రంథము ఆదికాండము నుంచి ప్రకటన గ్రంథము వరకు విశ్వాసముతో పనిచేసిన స్త్రీ, పురుషుల కోసం మాట్లాడుతుంది. ఇవి ఇతరులు తమ కొరకు విశ్వాసము కలిగి ఉంటారని ఎదురు చూచిన ప్రజల యొక్క కథకాదు.

దేవునికి ఏమీ కావలంటే భవిష్యత్తులో నేను స్వస్థత పొందుతానని నాకు తెలుసు. దేవుడు నేను ఏమైన చేయాలని అనుకుంటే నాకు చెప్పుతారు అనేది విశ్వాసము కాదు.

విశ్వాసము అంటే మన పరిస్థితి మీద అధికారం తీసుకొని దేవుని స్వరము వినేంత వరకు ప్రార్థన చేసి పరిశాద్ధాత్మ దేవుడు వాక్యంతో జవాబు చూపించేవరకు వాక్యం చదువుట.

యాకోబులో ఉన్నదేవుని వాక్యాన్ని జ్ఞాపకము చేసుకుందాం అలాగే విశ్వాసము క్రియ లేనిది అయితే (విశ్వాసమునకు వెను వెంట నిలిచి లోబడి దాని ప్రకారము పనిచేయాలి.) అది మ ృత తుల్యమైనది శక్తిహీనమైనది. పనిచేయలేనిది, వ్యర్థమైనది యాకోబు 2 : 17 ఎంఫిల్ బైబిల్ తర్జుమాలో మీరు దేవుని సర్వాంగ కవచమను ధరించుట ద్వారా ఆపద్దినమునందు వానిని ఎదిరించి నిలుచుదురు ఎఫెసీ 6 : 13-14. మనం అనుదినం మన ఆరోగ్యము, కోసం, కుటుంబం కోసం, ధనం కోసం, దేశం కోసం యుద్ధముచేస్తూఉంటాము, విశ్వాసి దేవునియొక్క స్వరము విని, దేవునితో మాట్లాడి ఆ ప్రకారము విశ్వాసముతో పని చేయాలి.

# మీ యొక్క పునరాలోచనలై కొన్ని ప్రశ్నలు :

1. విశ్వాసము యొక్క పది ఉపయోగాలను తెలియచేయండి?

2. బైబిల్ గ్రంథములో నుంచి విశ్వాసాన్ని క్రియలలో చూపించిన గొప్ప ఉదాహరణ తెలపండి అది మీ జీవితాన్ని ఎలా ప్రభావితంము చేసింది?

# 4. విశ్వాసమునకు ఆరు మూల విషయాలు

## దేవుని యొక్క వాగ్ధానమును విశ్వాసము ద్వారా పొందుకొనుట:

దేవుని వాక్యం ప్రతి విశ్వాసికి చెందిన వాగ్ధానాలతో నిండి ఉంది. అయినప్పటికి ఈ వాగ్ధానములతో ఉన్న లాభాలను పొందుకోవాలంటే దేవుని వాక్యంలో ఉన్న కొన్ని షరుతులను మనం గైకొనాలి. విశ్వాసమునకు ఆరు మూల అంశాలున్నాయి. దేవుని వాక్యం ద్వారా ముందుగా దైవికమైన ఆరోగ్యముతో, అభివృద్ధితో, ఆశీర్వదించబడినవారు ఇప్పుడు పేదరికముతోను వారి యొక్క శరీరం వ్యాధి బాధతో బాదపడుతూ జీవించుచున్నారు. ఎందుకంటే వారియొక్క జీవితములో ఈ విశ్వాసపు ఆరు మూలాంశములను వాస్తవికముగా లేవు. ఈ విశ్వాసపు ఆరు మూల అంశాల ద్వారా ప్రతి విశ్వాసి దేవునివాక్యలోఉన్న ప్రతి వాగ్ధానమును పొందుకొని, వాటియొక్క మేలులను అనుభవించగలడు.

## విశ్వాసపు ఆరు మూల అంశాలు ఏమి అంటే :

1. మనకు చెందిన వాటిని తెలుసుకోవడము.
2. మన తండ్రియైన దేవుని అడుగుట.
3. విశ్వసించి పొందుకోవడం.
4. విశ్వాసాన్ని ప్రకటించుట.
5. విశ్వాసము తో పని చేయడము.
6. విశ్వాసము తో సహించి నిలువబడుట.

## మనకు చెందిన వాటిని తెలుసుకోవడము :

మనం విశ్వాసము కలిగి ఉండటానికి ముందుగా వాక్యం మనకు చెందిన వాటిని తెలుసుకోవడము ప్రాముఖ్యం. దేవుని వాక్యంతో ఉన్న వాగ్దానాలను వెదకాలని ప్రాముఖ్యముగా నలుగురు దైవ జనులు చెప్పారు. ప్రవక్త అయిన యిర్మియా : తన జీవితములో దేవుని వాక్యంతో ఉన్న వాగ్దానములను వెదుకుట ఎంతో అద్భుతమైన సంతోషకరమైన విషయమని ప్రవక్త అయిన యిర్మియా చెప్పారు. యిర్మియా 15 : 16

## అపోస్తులుడైన పేతురు :

దేవుని వాక్యములో ఉన్న వాగ్ధానములను మనం వెదకి తెలుసుకోవాలి. ఈ వాగ్ధానాలన్నీ దేవుని వాక్యములోని వన్నీ మనకు చెందినవని వాటిని తెలుసుకోవాలి. 2 పేతురు 1 : 2-4 దేవుని వాగ్ధానాలు ఎంతో ప్రశస్తమైనవి. మరియు గొప్పవి మనకు చెందినవాటిని తెలుసుకొనుటకు దేవునివాక్యాన్ని వెదకి వాగ్ధానాలను కనుగొనవలెను.

## అపోస్తులుడైన యోహాను :

మనకు తెలిసిన దాని కన్నా ఎక్కువగా విశ్వాసం ఉండదు. యోహాను 8 : 32 దేవుని యొక్క వాక్యాన్ని మనం చదివి ద్యానించు చుండగా పరిశుద్ధాత్మ దేవుడు మాత్రమే మనలను స్వతంత్రపరచే వాక్యపు సత్య జ్ఞానాన్ని బయలు పరుస్తారు మనకు వాక్యములోనున్న సత్యము తెలియనంత వరకు అది మనలను స్వతంత్రులుగా చేయలేదు. మనకు బయలుపరచబడిన ఈ విషయము మన మనస్సుకు బుద్ధిహీనంగా ఉన్నను అది దేవుని వాక్యంలోనుంచి బయలు పరచబడిన సర్వజ్ఞానంగా బట్టి అది మనలను స్వాతంత్రులునిగా చేయును.

## అపోస్తులుడైన పౌలు :

పౌలు కొరింధీకి వ్రాసిన పత్రిక లో ఏమి వ్రాసాడంటే 1 కొరింధీ 2 : 9-16 మనకు ముందుగా చెందినవాటిని దేవుని అడగాలి చాలాసార్లు మన ప్రార్ధనకు జవాబు ఎందుకు రాదు అంటే మనము ఆ పరిస్థితి కోసం మాట్లాడలేము గాని ప్రార్ధనతో మనం ముందుకు కొనసాగము.

## అపోస్తులుడైన యాకోబు ఏమి వ్రాసాడంటే :

యాకోబు 4 : 2 యేసు ఏమి చెప్పారంటే మత్తయి 7 : 7- 10 ఆశీర్వాదలు మనకు చెందినవి ఈ భూమి మీద మనం జీవించినప్పుడు విజయవంతముగా సర్వ సమృద్ధితో ఆరోగ్యముగా జీవించడానికి వీటి అన్నింటితో ముందుగానే మనలను ఆశీర్వాదించారు. ఈ ఆశీర్వాదలన్నీ ముందు గానే మనకు చెందినవి ఈ ఆశీర్వాదాల్లో పరలోకంలో ఉన్నవి ఎఫెసీ 1 :3

## మనం పది అడిగినప్పటికి :

మనం ఈ ఆశీర్వాదాన్ని పొందుకోవడానికి ఇవి అన్ని తెలిస్తే సరిపోవుగాని వాటి గురించి తండ్రిని అడగాని యోహాను 16 : 23-24 మనం దేవుని ఏదైతే అడుగుతామో వాటిని ఖచ్చితముగా పొందుకుంటాము దేవుడు వాగ్ధానము చేసారు దేవుడు తన వాక్కుతో వాగ్ధానము చేసిన వాటిని తండ్రిని అడుగుటకు విశ్వాసములోబడుట ముఖ్యమైన పని ఇది దేవుని వ్యాములో ఉన్న వాగ్ధానపు ప్రత్యక్షతలు పొందుకోవడానికి చాలా అవసరం మత్తయి 21 : 22

## అయినను నేను పొందుకోలేదు :

మనం అడిగి పొందుకోలేక పోవడానికి యాకోబు రెండు కారణాలు చెప్పాడు మొదటిది మనం దేవుని చిత్తానుసారంగా అడగకపోవడము యాకోబు 4 : 3 రెండవది మనం సందేహపడక విశ్వాసముతో అడగాలి యాకోబు 1 : 6-8 విశ్వసించి పొందు కొండి : మనం దేవుని వాగ్ధానమును కలిగి ఉండటానికి ముందుగా వాటిని విశ్వసించి పొందుకోవలెను, యేసు విశ్వసించమని చెప్పెను మార్కు 11 : 24 మనం వాగ్ధానము పొందు కోవాలంటే కేవలం అది ఏమిటో తెలుసుకొని దేవుని అడుగుతే సరిపోదు గాని మనం అడిగిన క్షణాన్ని ఆ వాగ్ధానం యొక్క ఫలితాన్ని పొంది అనుభవిస్తున్నామని నమ్మాలి. ఆ వాగ్ధానం యొక్క ఫలితము ఋజువు ఉన్నప్పుడు లేనప్పటికి మనం పొందుకున్నామని నమ్మాలి మనం అడిగిన వెంటనే ఆ వాగ్ధానాన్ని విశ్వాసముతో పొందుకున్నామని నమ్మాలి. మనం చూచినదానిని, అనుభవిస్తున్న దానిని నమ్మము, గాని దేవుని వాక్యం ఏమి చెప్పుతుందో దానినే నమ్ముతాం మత్తయి 7 : 8 యోహాను 20 : 29 హెబ్రి పత్రిక యొక్క రచయిత : దేవుని జాగ్రత్తగా అడుగు వారికి ఫలమును దయచేయునని హెబ్రి పత్రిక యొక్కరచయిత చెప్పుచున్నారు హెబ్రి 11 : 6 దేవుని వాక్యంను బట్టి మనం విశ్వసించి దానిని మాటలతో చెప్పుచు ఉండాలి. అప్పుడు మనం చెప్పిన దానిని పొందుకుంటాం అని యేసు చెప్పెను మార్కు 11 : 23

## విశ్వాసము మాట్లాడుతుంది :

అపోస్తులుడైన పౌలు వ్రాసెను : రోమా 10 : 6 , 8-10 మనం చెప్పిన దాని బట్టి నమ్మిన దానిని ప్రకటించుచున్నాం, మరియు నమ్మినదానిని పొందుకుంటాం, మన మాటలు చాలా ప్రాముఖ్యం ఎందుకంటే వాస్తవముగా మనం నమ్మింది అదే. నీ సమస్యలను గూర్చి మాట్లాడవద్దు, మనం విశ్వాసము ద్వార పొందుకుంటాము. ఒకవేళ అది విశ్వాసము అయితే, మనం సమస్య కోసం మాట్లాడం. దానికి బదులుగా వాక్కును మాట్లాడలేము. ఇలాగున విశ్వాస ప్రకటన చేయుటచే జిహ్వాఫలమును సృష్టించుచున్నాం. హెబ్రి 13 : 15 విశ్వాసాన్ని మాట్లాడండి. మన హృదయము లో నమ్మి దానిని నోటితో ఒప్పుకోవాలి. మన మనసుతో నమ్మింది ఒక ఎత్తు గాని దేవుని రేమా వాక్కు వినుట ద్వారా విశ్వాసము కలిగినప్పుడు మన హ ృదయములో నమ్మినదానిని నోటితో మాట్లాడతాము. ఒప్పుకోవడము అంటే విశ్వాసముతో మాట్లాడుట మనం మాట్లాడేది చుట్టు ఉన్న పరిస్థితులను బట్టి మనకు కలుగుచున్న భావమును బట్టి కాదు గాని దేవుని వాక్యంచే ఏకిభవించాలి ఒప్పుకోవడం అనే మూలగ్రీకు పదానికి అర్ధం ఏమిటంటే అంగీకరించడము లేదా దేవుడు చెప్పినదానిని మనం చెప్పడం నీ యొక్క ఒప్పుకోలు స్వస్తాన్ని కలుగుచేస్తుంది.

## మనం మాటలు సృష్టిస్తాది :

మనం దేవుని యొక్క స్వారూపముతో సృష్టించబడ్డాము. దేవుడు తన నోటినుంచి వచ్చిన మాటలతో ఈ విశ్వాసం సృష్టించారా హెబ్రి 11 :3 మనం కూడ మన నోటిద్వారా వెల్లడైన మాటతో సృష్టించగలము మనం విశ్వాసముతో దేవుని వాక్యాన్ని మన నోటితో పలికినప్పుడు సృజనాత్మక శక్తి విడుదల అవుతుంది.

## తిరిగి అబ్రాహాము వద్దకు వెళ్ళుట :

నేను ఎన్నటికి నిన్ను అనేక జనాంగాలకు తండ్రిగా చేస్తానని దేవుడు అబ్రాముకు వాగ్ధానం చేసాడు. అబ్రహాము అనేపేరును అనేక జనాంగములకు తండ్రి అని అర్థం వచ్చేలా దేవుడు మార్చాడు. అయినప్పటికి నూరు సంవత్సరాల వరకు పిల్లలు లేరు. ప్రకృతి సంబంధముగా మనం చూస్తే అబ్రహాము, శారా గర్బము దరించి పిల్లలను కనుట అసాధ్యము అబ్రహాము ప్రకృతి మండలములో చూచి అనుభవిస్తున్న దానిని ఒప్పుకోలేదు. దానికి బదులుగా దేవుడు చెప్పినదానిని ఒప్పుకున్నాడు. లేనివాటిని ఉన్నవాటిగా తలంచాడు ప్రకృతి సంబందముగా ఉన్న ఋజువులు అన్నింటికి విరోధముగా దేవుని నమ్మి ఆయన చెప్పిన దానిని పలకడము ప్రారంభించాడు. అతడు ఆ విశ్వాసముతో ఊగిసలాడలేదు దేవుడు ఏదైతే వాగ్ధనము చేసాడో అది తన జీవితములో ఖచ్చితముగా జరుగుతుందని, పూర్తిగా నమ్మిక ఉంచాడు.

నాకు యింక స్వస్థత బయలు పరచబడకుండా స్వస్థత పొందాము అని చ్పెడము అబద్ధము కాదా అని కొందరు అంటారు. దానికి జవాబు ఏమిటంటే దేవుని వాక్యం నేను స్వస్థతపొందానని చెప్పుచు ఉన్నప్పుడు నాకు రోగం ఉందని చెప్పుట అసత్యం (అబద్దము)

## విశ్వాసం తో పనిచేయుట :

మనం విశ్వాసము తో పనిచేయాలి పని విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. విశ్వాసము తో ఉన్న ప్రతి అంశముతో పురోగతి ఉంటాది. దేవుడు మన వాగ్ధనము చేసిన దానిని మనం కనుగొని, దేవుని అడిగి, ఆ వాగ్ధనమును పొందుకున్నం అని నమ్మి విశ్వాసము యొక్క మాటలు పలుకుచు, ఆ విశ్వాసాన్ని క్రియల రూపంలో పెట్టాలి. మనం నమ్మడానికి అనుగుణముగా మన విదేయతతో క్రియలు, ఉండలి. యాకోబు ఏమి వ్రాసాడు అంటే యాకోబు 2 : 14 వాక్యాన్ని నెరవేర్చే వానికి .........................ఉండాము. యాకోబు 1 : 22 - 25

## అబ్రహాము వాక్యానుసారంగా పనిచేసిన వ్యక్తి :

చివరగా అబ్రహాము దేవుని వాగ్ధానమును పొందుకున్నాడు. అనేక సంవత్సరాల నిరీక్షణ తరువాత ఇస్సాకు జన్మించాడు. అబ్రహాము నమ్మి విశ్వసించినందున తమ తన కుమారుడైనఇస్సాకులో దాచబడి ఉన్నది. తన ఏకైక ప్రియ కుమారుడైన ఇస్సాకును దహనబలి అర్పించమని, అదికమైన విశ్వాసము కోసం దేవుడు అతనిని పరీక్షించెను. ఇది అబ్రహాముకు ఎంతో కఠినమైన పరీక్ష అయినప్పటికీ దేవుని మాటకు విధేయత చూపించి, మోరియా పర్వతము వద్దకు ఇస్సాకు ను బలి యిచ్చుటకు తీసుకొని వచ్చెను. మోరియా పర్వతము దగ్గరకు వచ్చినప్పుడు తనతో కూడా వచ్చిన పనివారుకి ఇలాగున చెప్పెను. ఆది 22 :5. అబ్రహాము యొక్క పని దేవునిమాటకు అతడు విదేయత చూపించుచున్నను, అతని యొక్క నోటి మాటలు దేవుడు తన వాగ్ధానమును ఖచ్చితముగా నెరవేర్చుతాడని చూపించుచున్నది. అది చనిపోవుచున్న ఇస్సాకును దేవుని చేత మరల లేపబడతాడని అర్థం. అందుకని మేము మీ వద్దకు వచ్చెదమని పనివారితో చెప్పెను అబ్రహాము యొక్క పనులలో దేవుడు తన వాగ్ధానము నెరవేర్చుతాడని దృడముగా చూడగలము. అబ్రహాము తన పరిపూర్ణమైన విదేయతతో కత్తి ఎత్తి ఇస్సాకును బలియిచ్చుటకు సిద్దమవుతుండగా అయన అతనిని ఆపి ప్రత్యామ్నాయముగా

గొర్రె పిల్లను చూపించెను. ఆది 22 : 11 - 14 అబ్రహాము యొక్క విదేయతతో కూడిన పని అతడు విశ్వసించి నమ్మినదానితో ఏకీభవిస్తుంది. అందుకే యాకోబు పత్రికలో ఏమి చెప్పబడినది అంటే క్రియలు లేని విశ్వాసము మృతతుల్యం. అది నిజమైన విశ్వాసము అయితే పరిపూర్ణ విదేయత తో కూడిన పనులు ఖచ్చితముగా ఉంటాయి.

## విశ్వాసముతో సహించి నిలిచి యుండుట :

అబ్రహాము విశ్వాసముతో సహించి నిలిచి యుండుట గొప్ప ఉదాహరణ సంవత్సరములు గడిచేకొద్ది అతడు దేవుని యొక్క వాగ్దానాలను ఇంక అదికముగా నమ్మి విశ్వసించి సాగాడు. ఒక్క కుమారుడు కూడా లేకుండ అనేక జనాంగాలకు తండ్రి అని పిలిపించుకుంటు, ఇతరుల చేత అనేక దూషించబడిన మాటలు ఎదుర్కొన్నాడు.

## విశ్వాసములో నిలిచి పట్టుకొని యుండుట :

చివరగా మనం దేవుని వాగ్ధనము చేసిన దానిని, ఏది అయితే అడిగిపొందియున్నామని నమ్మి ఒప్పుకొని మరియు దాని ప్రకారము పనిచేస్తామో దానిని గట్టిగా పట్టుకోవాలి అన్ని విషయాలు ఒకసారి అనుగ్రహించబడవు విశ్వాసముతో మనం సహించుచూ నిలచియుండాలి. హెబ్రి 10 : 23 దేవుని మీద మరియు ఆయన మాటమీద పరిపూర్ణమైన విశ్వాసము కలిగి యుండి దానిమీద ఆధారపడడమే సహనము డి.యల్.మూడి ఏమన్నారు అంటే అంతములో నీ యొక్క విశ్వాసము భంగము. అయిపోతే, మొదటిలోనే అందులో తప్పు ఉంది. యాకోబు ఏమి వ్రాసాడంటే, యాకోబు 1 : 2 - 4

## నమ్మకము కలిగియుండు :

చాలా మంది తమ శారీరక స్వస్థతను పొందుకోవడానికి దేవుని వాక్యాన్ని నమ్మినప్పుడు వెంటనే ఆ స్వస్థత శక్తి బయలు పరచబడకపోతే నిరుత్సాహపడతారు. వీళ్ళల్లో అనేకమంది ఏది జరగలేదని తమ యొక్క నమ్మకమును వదులుకుంటారు. దేవుని యొక్క స్వస్థతాశక్తి యొక్క ప్రత్యక్షత మన జీవితములో పొందుకునేటప్పుడు కొన్నిసార్లు వెంటనే అద్భుత రూపములో బయలు పరచబడతాది. హొమరి కొన్నిసార్లుగా క్రమ క్రమముగా స్వస్థతా రూపములో బయలు పరచబడతాది.

మనం దేవుని మన దేహాల స్వస్థత కొరకు, సంబంధాల కొరకు ఆర్ధిక విషయాల గురించి లేదా ఆయననుండి ఏదో పొందుకోవాలని నమ్ముట అనేది ఒక్కటే సూత్రం. వెంటనే ఆ యొక్క ప్రత్యక్షత (ఫలితం) కనబడకపోయినను ఆ విశ్వాసములో నిలచి ఉండాలి. హెబ్రి 10 : 35-36

## శ్రద్ధ కలిగి యుండుట :

హెబ్రీ పత్రిక రచయిత ఏమి చెప్పారంటే హెబ్రి 6 : 11 -12 మనం దేవుని అడిగి పొందలేమని విశ్వసించునది. వెంటనే అనుగ్రహించబడకపోతే మనం విశ్వాసములో నిలిచియుండి ఆసక్తిగా

కనిపెట్టియుండాలి. అపోస్తులుడైన పౌలు ఏమి వ్రాసారంటే రోమా 8 : 25 దావీదు ఏమి సెలవిచ్చారంటే కీర్తన 27 : 14 యెషయా పక్షిరాజుకు కోసం ఏమి చెప్పారంటే యెషయా 40 : 31

## ముగింపు :

ఈ విశ్వాసపు ఆరు మూల అంశాలు మన జీవితము లో భాగమైనప్పుడు మనం విశ్వాసమునుంచి అధిక విశ్వాసమునకు వెళ్ళితె దేవుని వాగ్ధనములన్ని మన జీవితములో వాస్తవుము అవుతాయి. రోమా 1:17

## మీ పునరాలోచనకై ప్రశ్నలు

1. విశ్వాసము తో ఉన్న ఆరు మూలాంశాలకు మీ సొంత మాటల తొ వివరించండి?
2. విశ్వాసము తో సహించుట అనగా అర్ధమేమిటి?

# 5. నిత్యము పెరుగుచున్న విశ్వాసము

## విశ్వాసపు కొల పరిమాణం :

పౌలు ఏమి వ్రాసారంటే రోమా 12 : 13 నూతన అంతర జాతీయ తర్జుమాల్ (న్యూ ఇంటర్ నేషనల్ వర్షన్‌లో) మనం ఏమి చదువుతాము అంటే, నాకు అనుగ్రహించబడిన కృపను బట్టి మీలో ఉన్న ప్రతివానికి నేను చెప్పుచున్న మాట ఏమిటి అంటే మీ మట్టుకు మీరు, ఎంచుకోవలసినదాని కంటే ఎక్కువగా ఎంచుకోవద్దు, దేవుడు మీకు అనుగ్రహించిన విశ్వాసపు కొల పరిమాణంను బట్టి స్వబుద్ధి కలుగుటకు ఆలోచించుకొనిడి. దేవుడు ప్రతివ్యక్తికి తనను ప్రభువుగాను, రక్షకునిగాను అంగీకరించుటకు, విశ్వాసము అనుగ్రహించారని బైబిల్ చెప్పుతుంది. ఎఫెసీ 2 : 8

## ఆవగించంత విశ్వాసము :

మనకు చిన్న ఆవగింజంత విశ్వాసము ఉంటే ఏది అసాధ్యము కాదు. ఆవగింజ ప్రత్యేకత ఏమిటి అంటే అది చిన్న విత్తనముగా ఉండి. మహావ వృక్షముగా పెరుగును. యేసు ప్రభువు ఏమి చెప్పారంటే మత్తయి 13 : 31-32 నేడు మన విశ్వాసము ఎంత చిన్నగా ఉన్నప్పటికీ అది మహావృక్షమై ఇతరులకు బలం అందించేవరకు జీవితకాలంలో అది ఎదుగుచు ఉండాలి. మనం ఈ పాటము చదువుచుండగా నిన్ను గురించిన జ్ఞానం మరియు, నీ వాక్కు గురించిన జ్ఞానం నాకు అధికముగా దయచేయి. నీ యొక్క విశ్వాసమునానాటికి బలం పొందుచూ ఆత్మలో ఎదగాలని ప్రార్థన చేయుదము.

విశ్వాసము దేవుని వద్ద నుంచి వస్తాది, దేవుడు ప్రతి ఒక్కరికి ఒక కొలపరిమాణం అంత విశ్వాసము యిచ్చెను గాని ఆవగింజంత మన కొల పరిమాణం విశ్వాసము నిత్యం ఎదుగుచున్న విశ్వాసముగా మారాలి.

మన జీవిత పరిస్థితులలో వెళ్ళుచున్నప్పుడు ప్రతి పరిస్థితిని దేవునికి ప్రార్థన చేయుట ద్వారా ఆయన వాక్కును వెదకి పరిస్థితులకు స్పందించుటకు బదులుగా విశ్వాసంతో స్పందించి ప్రతి పరిస్థితిని మార్చుకోవాలి. దేవుడు మనకు అధికమైన విశ్వాసాన్ని దయచేస్తారు. మన ఆవగింజంత విశ్వాసము పెరిగి పెద్దది అయి ఇతరులను. ఆదరించె మహావృక్షముగా ఎదగాలి హెబ్రి పత్రిక లో మనం ఏమి చదువుతాము అంటే హెబ్రి 12 : 12

యేసు నుంచి పొందుకొన్న విశ్వాసము తప్ప మరి యే విశ్వాసము నిజమైనది కాదు. యేసుప్రభువు మన విశ్వాసానికి కర్త, ప్రారంభించువాడు, విశ్వాసాన్ని దయచేయువాడు, దానిని ముగించువాడు. యేసు ప్రభువు మన జీవితములో క్రమ క్రమముగా పనిచేస్తున్నారు. మనం మన జీవితములో శ్రమలు ఎదుర్కొనుచుండగా ప్రతి శ్రమతో ప్రకృతి సంబంధముగా భయపడి, కోపపడి,

చిరాకు తెచ్చుకోవచ్చు, లేదా విశ్వాసముతో దేవుని పై ఆయన వాక్కులో ఉన్న వాగ్ధానాలపై ఆధారపడి పని చేయవచ్చు ప్రతి నూతనమైన విశ్వాసపు విజయముతో మన విశ్వాసపు కండరాలు బలపడుతూ ఉంటాయి మనం విశ్వాసము నుంచి అధిక విశ్వాసానికి దేవుని యిష్టమైన నిత్యము అభివృద్ధి పొందె విశ్వాసానికి ఎదుగుచూ ఉంటాము. యిదే విశ్వాసమును ముగించు ప్రక్రియలు.

## యేసయ్యను అధికమైన విశ్వాసము గురించి అడగండి:

యేసుప్రభువు తన శిష్యులతో మీకు ఎందుకుని విశ్వాసము లేదు అని ప్రశ్నించారు మార్కు 9 : 19 లూకా 8 : 25 లో మీ విశ్వాసము ఎక్కడ అని ప్రశ్నించెను. ఈ రోజు కూడా ఆయన శరీరమైన విశ్వాసులను అదే ప్రశ్న అడుగుతున్నారు. కొండను కదిలింపగలిగిన మీ బలమైన విశ్వాసము ఏది దురాత్మ పట్టిన బాలుడను యేసు ఏ విధముగా విడిపించారో మార్కు 9 అధ్యాయంలో చూచెదము మార్కు 9 : 19-27

ఈ బాలుని యొక్క తండ్రి నిజాయితీని చూడండి ఆయన యేసు ప్రభువు మోసగించారని అనుకోలేదు తన కుమారుడు విడిపించబడాలని నాకు అపనమ్మకముండకుండా చేయుము, కన్నీళు ్ల విడిచుచూ బిగ్గరగా చెప్పెను ప్రభువా నాకుఅదికమైన విశ్వాసము యివ్వమని నేడు మనం ప్రార్ధన చేసెదం.

## మీ యొక్క విశ్వాసాన్ని పెంపొందించుకొండి :

లూకా 17 :5 అపోస్తులుల కార్యములు మరియు పత్రికలలో విశ్వాసము అభివృద్ధి నొందిన అనేకమైన ఉదాహరణలు ఉన్నాయి. ప్రభువు వలన పెరిగియున్న విశ్వాసము తో శిష్యులు ఎన్నో గొప్ప కార్యాలు చేసారు.

## మీ యొక్క విశ్వాసము ఏది :

యేసు ప్రభువు తుఫానును అణచెను ప్రపంచములోనే అతి గొప్ప గురువు ద్వారా శిష్యులు బాధించబడినారు. అయినను సమస్య వచ్చినప్పుడు వారు భయపడి యేసువద్దకు పరిగెత్తి వచ్చిరి. లూకా 8 : 22 -25 వాళ్ళ ప్రాణాలు అప్పుడే రక్షించబడినను కూడా యేసుప్రభువు కు గాలి తుఫాను లు లోబడ్డాయి అని భయపడిరి. యేసు యొక్క స్పందన ఏమిటి ? మీ విశ్వాసము ఎక్కడ ?

మీరు దానిని కూడా చేయగలరు : యేసు ప్రభువు ప్రశ్న ఏమి చూపించుచున్నది అంటే నేను విశ్వాసముతో తుఫానును అణచాను మరి మీరెందుకు దానిని చేయలేకపోయారు. శిష్యులు తుఫానును చూచి అపనమ్మిక తో అనుమానం తో భయపడ్డారు. కాని యేసయ్య విశ్వాసముతో పనిచేసారు మీ విశ్వాసము ఎక్కడ అని యేసు అడిగినప్పుడు అంటే శిష్యులు విశ్వాసముతో పనిచేసి ఉంటే వారు ఆ తుఫానును అణచగలరని చెప్పారు. యేసు ప్రభువు తన శిష్యులకు ఈ సత్యాన్ని చాలా వివరంగా చెప్పారు. యోహాను 14 : 12

## నిజమైన విశ్వాసము :

విశ్వాసము అనేది దేవుని తెలుసుకొనుట ద్వారా ఒక పరిస్థితి పట్ల దేవుని చిత్తాన్ని తెలుసుకొవడము నేర్పును. అసలు ఈ పరిస్థితిలో దేవుని చిత్తము ఏమిటి? యేసుప్రభువు తన శిష్యులను చూచి సరస్సు అద్దరికి పోవుదామని చెప్పెను. గాని యేసు ఎవరో వారికి అర్థము కాలేదు. వారు యేసు చేసిన అద్భుతాలు చూసారు గాని, ఆయన లో ఉన్న శక్తిని ఇకను అర్థము చేసుకొనలేదు. దైవకుమారుడు అద్దరికి పోదామని చెప్పారు. ఆయన మాటలతో దేవుని శక్తి ఉంది. ఆ రోజు యేసయ్య తన శిష్యులను మీ విశ్వాసము ఎక్కడ అని ప్రశ్నించెను. నేడు మనలో అనేక మందిని యేసయ్య అదే ప్రశ్నను అడుగుచున్నారు. అద్దరికి వెళ్ళాలని దేవుడు తన చిత్తాన్ని శిష్యులకు బయలు పరచెను గాని పరీక్ష వచ్చినప్పుడు ప్రభువా మేము నశించిపోవుచున్నమని కేకలు వేసిరి.

ఈ రోజు మనకు లిఖించబడిన దేవుని వాక్యం ఉంది. మనకు దేవుని చిత్తము ఏమిటో తెలుసు గాని, ఇకను అనేక మంది నశించిపోవుచున్నారు. హోషేయ గ్రంథము లో ఏమి వ్రాయబడినది అంటే హోషేయా 4 : 6 మన యొక్క విశ్వాసాన్ని పెంపొందించుకొనుటకు ముందుగా దేవునియొక్క వాక్య జ్ఞానాన్ని తెలుసుకోవాలి. అప్పుడు దానిని నమ్మి, ధ్యానం చేసి, వాక్య ప్రకారము పని చేయాలి.

నిజమైన విశ్వాసము ఎప్పుడు దేవుని తెలుసుకోవడం ద్వారా మరియు ఒక పరిస్థితిలో ఆయన చిత్తాన్ని తెలుసుకోవడము ద్వారా మనలో విశ్వాసము కలుగుతుంది.

## అది మన నోటి మాటలోనే ఉంది :

శిష్యులు ప్రభువా మేము నశించిపోవుచున్నామని కేకలు వేసిరి ప్రక ృతి సంబంధముగా సామాన్యంగా అందరు వారితో ఏకిభవిస్తారు. గాని యేసయ్య వారితో ఏకిభవించకుండ దైర్యముగా ముందు కు వెళ్ళి లేచి గాలి తుఫానులను విశ్వాసము తో గద్దించెను.

శిష్యులు భయము తో ఏడ్చిరి గాని, విశ్వాసములో భయము ఉండదు భయమనేది నేరుగా (పూర్తిగా) విశ్వాసమునకు వ్యతిరేకము, భయము అనేది మనలను విశ్వాసము నుంచి దూరంగా తీసుకొని పోవును. భయము పరిపాలన చేసినప్పుడు విశ్వాసము పనిచేయలేదు.

యేసు ప్రభువు నిలుచుని అధికారంతో ఆత్మ మండలముతో మాట్లాడిరి. మనం విశ్వాసము కలిగి ఉన్నప్పుడు దానిని బయటకు మాట్లాడతాము విశ్వాసము మన నోటిలోని ఉంటుంది. విశ్వాసము మన ఆత్మనుంచి వెల్లడవుతుంది. గాని అది మన నోటిలోనే ఉంటుంది. రోమా 10 : 8

## మన మనస్సుతో జరిగే యుద్ధం :

దేవుడు యిచ్చిన కంప్యూటర్: దేవుడు మానవ జాతిని సృష్టించినప్పుడు అద్భుతముగా తయారు చేయబడిన కంప్యూటర్‌ను యిచ్చెను. అది సంకటమైన అద్భుతమైన పనిముట్టు, అదే మన మెదడు. మనలోఅనేకమంది ఈ పనిముట్టును నిర్లక్ష్యం చేసారు. మనం సులువుగా తీసుకొనిదాని యొక్క పని తీరును అర్థం చేసుకొనుటకు సమయము కేటాయించలేదు. మన అందరికి తెలిసిన రీతిగా కంప్యూటర్‌లు ఎక్కడ బడితే అక్కడ ఉన్నవి వాటిలో కొన్ని వాటిని కష్టమైన గణిత శాస్త్ర సమస్యలను

పరిష్కరించడానికి ఉపయోగిస్తాం. మిగిలేది బొమ్మలను గ్రాఫిక్‌లను, మేనుపులేట్ చేసి (అటు ఇటూ మార్చి) కెటలాగ్ (పుస్తకపు అట్టలను ) మరియు పోస్టర్స్‌ను తయారు చేస్తాది. మరి కొన్ని కష్టమైన యానిమేషన్స్ చేస్తూ ఉండి. యింక కొన్ని యిండ్లను దుఖానాల సముదాయాలను, పనిచేయు ప్రదేశాలను (ఆఫీసు) ఆర్కిటెక్ట్ డిజయిన్ చేయుటకు ఉపయోగిస్తారు. ప్రాథమికంగా కంప్యూటర్ పని తీరులన్ని ఒకటేగాని వాటిలో ఉన్న ప్రోగ్రామ్స్‌లు వ్యత్యాసమును కలుగు చేస్తాయి.

## లోపలి చెత్త బయట చెత్త :

కంప్యూటర్ కోసం మనం నేర్చుకొని మొట్టమొదటి విషయము ఏమిటంటే, ఎప్పుడైతే తప్పుడు సమాచారం లోపలికి వెళ్ళుతాది, అదే తప్పుడు సమాచారం బయటకు వచ్చును మనమానవ కంప్యూటర్‌లు (మన మెదడులు) పుట్టిన క్షణం మొదలుకొని సమాచారన్ని గ్రహిస్తాయి. ఆదినుంచి మంచి విషయాలు అయిన, చెడ్డ విషయములు అయిన మనం చూసేవి, వినేవి వాసన చూసేవి, ముట్టుకొనేవి, మనచుట్టూ ఉన్న విషయాలనుంచి పుస్తకాలద్వారా టి.వి.ల ద్వారా ఇంటర్నెట్ ద్వారా మనం నేర్చుకుంటాము, మన దగ్గరకు చేరే ప్రతిదీ ఈ కంప్యూటర్ లోనికి వెళ్ళుచున్నది.

అనేకమంది వాళ్ళు ఓడిపోయారని జయించలేరని వారి యొక్క అనుభవాల ద్వారా ఇతరుల మాటలు ద్వారానేర్పించబడుతున్నారు. అనేక మంది జీవితములో నీవు ఏమి చేయలేవని చెప్పుచున్నారు. బాధకరమైన విషయము ఏమిటంటే ఒకసారి ఈ సత్యాన్ని అంగీకరించిన తరువాత వాళ్ళు మెదడు దీనిని ఈవిషయాన్ని సత్యముగా ఉంచుతుంది. తమ మట్టుకు తామే ఓడిపోయె వ్యక్తులుగా చేసి ఎన్నటికి జయించలేనివారిగా ఉంచుతుంది.

అనేక మంది వారు యితరుల కన్న తెలివైన వారు కాదని అని బోదించబడ్డారు. పదే పదే నీవు యింత తెలివి తక్కువగా ఎలా ఉండగలవని వినియున్నారు. ఒకసారి దృశ్చము వాళ్ళు మనస్సులో ముద్రించబడిన తరువాత, అప్పుటి నుంచి తమ చుట్టు ఉన్న వారి కన్న తెలివిగా ఉండరు వారిలో సామర్థ్యము ఉన్నప్పటికి వారి యొక్క మనస్సు తప్పుడు ఆలోచనలు పుట్టించి అదే నిజము అవుతాయి.మనం ఆలోచించే తప్పుడు ఆలోచనల యొక్క పట్టిక అంతము లేనిదిగా ఉంటాది. నేను లావుగా ఉన్నాను, నేను అందముగా లేను, మేము ఎవ్వరితోనూ స్నేహం చేయలేము. ఎవ్వరు నన్ను నిజముగా యిష్టపడరు. ఇన్ని సంవత్సరాలుగా ఇవి అన్ని విషయాలు వ్యతిరేక ఆలోచనలు అన్ని లోపలికి వెళ్ళాయి. మన మెదడు పనిచేసే విధానం తెలిసేంతవరకు ఈ అన్ని విషయాలు చాలా ప్రాముఖ్యమే అప్పుడు దేవుడు మనకు యిచ్చిన మెదడు ఏ విధముగా పనిచేస్తుందో అర్థమవుతాది.

వ్యతిరేకమాటలు పరిస్థితుల ప్రభావాలు చేసిన వంటరి మనిషిగా మనం ఉండనవసరం లేదు మనం ఏమై హో ఉండాలో అనే దానిపైన దేవుడు మన అందరికి నియంత్రణ యిచ్చాడు

## మన యొక్క గమ్యాన్ని తిరిగి సవరించుకుందాము :

దేవుడు మనకు యిచ్చిన లక్ష్యాలు మనకు ఉన్నాయి. మనం పెట్టుకున్న లక్ష్యాలు అవి మంచివైన, చెడ్డవైన సరే, మన మొదట సాదించు తేది మనలను ఓటమి పాలు చేసే లక్ష్యాలను మార్చుకోవాలనే విషయాలను గుర్తించుకొండి. మనం నూతన ఆత్మ చేత నడిపించబడే లక్ష్యాలను

మాత్రమే చేపట్టుకోవలెను.

## ధ్యానం :

అనేకమంది ధ్యానము అంటే, ఇతర మత సంబంధమైన విషయము అని బయపడతారు. కాని ధ్యానం అనేది మెదడు యొక్క శక్తివంతమైన పనిముట్టు, దేవుడు తన వాక్యాన్ని ధ్యానం చేయమని చెప్పాడు గాని మన కలలు సొంత లక్ష్యాలను ధ్యానం చేయమని చెప్పలేదు. హొమనం దేవుని వాక్యాన్ని దివారాత్రులు ధ్యానం చేయాలి. దేవుని వాక్యన్ని మనం ధ్యానం చేస్తే అది మన జీవిత లక్ష్యలను నిర్ధేశిస్తాయి. కీర్తన గ్రంధములో మనం ఆశీర్వదించబడిన వ్యక్తి గురించి చదువుతాము కీర్తన 1 : 2 యెహోషువా 1 : 8 మనం దేవుని వాక్యాన్ని ధ్యానం చేసేటప్పుడు అది మన జీవితములో భాగమై వ్రాయబడిన విషయాలు చేయుట ప్రారంభిస్తాం ఊహాశక్తి అనేది ధ్యానంతో సంబంధము కలిగి ఉంది మనం దేవుని వాక్యాన్ని ధ్యానిస్తూ ఉండగా దానిని చూస్తు చేస్తునట్లు ఊహించుకోవాలి. భవిష్యత్తులో తయారు చేయాబడే అధునాతనమైన కంప్యూటర్ కంటే చాలా గొప్పది కాని ఈ మెదడు అనేది ఆత్మ జీవిని పరిపాలించుటకు స ృష్టింపబడలేదు. మన యొక్క మెదడు ఇచ్చే జ్ఞానము నిజం అవ్వచ్చు, అబద్దం అవ్వచ్చు మన ఆత్మ పురుషుడు క్రీస్తుతో కూడా పరలోకమందు కూర్చున్నాడు ఆశీనుడాయడు ఎఫెసీ 2 : 5,6 సామెతలు 3 : 5

## కొంచెం సత్యం - కొంచెం మోసం :

మనం ఎప్పుడైతే ఆత్మలో నడవడం ప్రారంభిస్తాము, యుద్ధం ఉండవచ్చు మనలో అనేక మంది యొక్క మెదడు ఆత్మలను నియంత్రన చేయవచ్చు మన జీవిత కాలం అంతా దేవుని వాక్యం చదువుతూ గడిపి యుండవచ్చు. మన యొక్క నోట్ పుస్తకాలను ధ్యానం చేసి అంశములతో నింపవచ్చు. మనం దేవుని యొక్క వాక్యాన్ని ముందుగా ఉంచుకున్న నమ్మకాలతో (సిద్ధాంతల పరమైన) చదవవచ్చు. మనం ముందుగా నమ్మినవాటిని నిరూపించుటకు చాలా సమయం మిచ్చింది. చదివి ఉంటే వచ్చును.

చాలా జ్ఞానవంతులైన స్త్రీ, పురుషుల చేత పరిశుద్ధ ఆత్మల వరాలు ఆగిపోయాయి అని (నిలిచిపోయాయి) అవి ఈ కాలం యుగంనకు చెందినవి కావని బోధించబడి ముందునుండి వచ్చు దైవిక స్వస్థత మన కాలనికి చెందినవి కావని, అన్య భాషలు, భాషాలకు అర్ధం చెప్పు వరము ప్రవచనం బుద్ధి వాక్కు, జ్ఞానవాక్కు మరియు అద్భుత కార్యము చేయు శక్తి, నేటికి చెందినవి కావని బోదించబడి యుండవచ్చు.

అయినప్పటికి మనం దేవుని నిజంగా ఎదుర్కొంటే అప్పుడు విషయాలు మనకు వాస్తవమైన మన యొక్క మనస్సు (మెదడు) నూతన పరచబడాలి. మన యొక్క వ్యక్తిగతమైన ఆలోచనలు ప్రక్కనపెట్టి బైబిల్‌లో ఉన్న ప్రతి అధ్యాయాన్ని మరల చదివి, దేవుడు తన వాక్కును బయలుపరిచేందుకు ఎదురుచూడాలి.

అనేక మంది తత్వజ్ఞానం మరియు మానశిక శాస్త్రములను అధ్యాయనం చేసి, మరికొంత మంది ఉన్నతముగా చదివి ఎంతో ఉన్నతమైన పీఠములను పెట్టారు. అంటే చదువును దైవంగా

ఆరాధిస్తు వాక్యాన్ని ఎగతాళి చేసే (నిర్లక్షం) చేసే గృహాలు నుండి వచ్చరు. మనందరం పౌలుగారు చెప్పిన అదే స్థానానికి రావాలి రోమా 3 : 3,4 దేవుని వాక్యానికి వ్యతిరేఖంగా బోధించబడిన విషయాలను విడిచిపెట్టాలి.

## మన యొక్క ఆలోచనలను చెరపట్టాలి :

మనకు ఆలోచనలు ఎక్కడనుండి వస్తాయి. దీనియొక్క జవాబు చాలా సులువు, ప్రతి చోటా నుండి, మన యొక్క పంచేంద్రియాల నుండి కార్యలయాముల నుండి, టి.వి. నుండి పుస్తకాల నుండి సినిమాల నుండి, గత జీవిత అనుభవాల నుండి వీటి అన్నిటి నుండి వచ్చే ఆలోచన నుండి దాడి చేయబడుతున్నము.

రెండు రకాలైన ఆలోచనలు ఉన్నాయి. ఒక రకమైన ఆలోచన దేవుని వాక్యం నుండి మంచి బోదన నుండి మరియు దేవుడే స్వయంగా తెలియచేస్తాడు మరియు ఇతర రకమైన ఆలోచనలు సాతాన్ రాజ్యం నుండి వస్తాయి.

పౌలుగారు ఏమి వ్రాస్తారు అంటే 2 కొరింధీ 10:5 పైన చెప్పబడిన వచనము చదవడం సులువేనని ఆచరించడం కష్టతరం ప్రతి ఆలోచన క్రీస్తు యొక్క చెరలోనికి తీసుకురావాలని పౌలుగారు చెప్పారు. ఎప్పుడైతే మనలో ఉన్న పరిశుద్ధ ఆత్మ దేవుడు దు:ఖ పడుతున్నాడు వెంటనే మనము అప్పుడే పొందుకున్న మాటాలను తప్పడు ఆలోచనలు విడిచిపెట్టిలి. సామెతలలో మనము ఏమి చదువుతాము అంటే సామెతలు 23 : 7 మనుషుడు తన హృదయంలో (ఆత్మలో) అనుకున్న దాని ప్రకారమే ఉండును. కొన్ని ఉదాహరణలు ఎప్పుడైతే కొత్త విధానాలు క్రొత్త నూతన మైన విషయాలు నేర్చుకుని సవాలును ఎదుర్కన్నప్పుడు నన్ను బలపరచు యేసుక్రీస్తులో నేను సమస్తము చేయగలము అని చెప్పుతాము.

మనముగాని మన స్నేహితులుగాని స్వస్థత పొందుకోవాలన్నప్పుడు? మీరు రోగులను స్వస్థపరచగలరు ? మీరు రోగుల మీద చేతులుంచగా వారు స్వస్థత నొందురు? అని యేసు చెప్పడు అని చెప్పాలి.

మనం ఎప్పుడైతే పరిచర్యలో బెదరిపోయినట్లు అనిపిస్తుందొ, అప్పుడు మనం (లూకా 18 :4) అనే ఈ వచనాన్ని చెప్పేవి మన గత జీవిత వైఫల్యాలు తరచుగా మన మనస్సుకు జ్ఞాపకము వచ్చినప్పుడు మనం ఏమి చెప్పాలంటే అవును నేను విఫలమైనాను గాని నేను ఓటమి చెందిన వ్యక్తిని కాదు. క్రీస్తుయేసులో నేను నూతనమైన సృష్టిని పరిశుద్ధాత్మ శక్తిని నేను కలిగి ఉన్నాను.

అను దినము ఈ పని చేయుటవలన దేవుడు సృజించిన మనిషిగా ఉండుటకు మన మనస్సును నూతనపరచు కోవచ్చు. మన పాత పద్ధతులను తీసివేసి దేవుని యొక్క వాక్యముతో పరిశుద్ధాత్మ దేవుని సహాయముతో మన మనసును నూతన పరచు కొనుట ద్వారా అది విశ్వాసపు పద్ధతులలోనికి వెళ్ళు అనుసంధానము అగుటకు(చేయుటకు) తోడ్పాడుతుంది.

# ముగింపు :

రోమా పత్రికలో తో మనం చదివిని రీతిగా మన అందరికి ఒక కొలమానపు విశ్వాసము యివ్వబడినది. మనం ఈ విశ్వాసమును ఉపయోగించుచుండగా అది పెరుగుతూ అభివృద్ధి చెందుతూ ఉంటాది. మనం మన చుట్టూ ఉన్న వాళ్ళను చూచి ఈ వ్యక్తికి ఉదా ఆ వ్యక్తికి విశ్వాసము ఉందని అనుకుంటాము గాని వాళ్ళకు ఆ విశ్వాసపు స్థాయి అసాధారణముగా యివ్వబడలేదు వారు తమ యొక్క జీవితములో శ్రమలు తుఫానులు ఎదుర్కొనుచుండగా వారియొక్క విశ్వాసము జాగ్రత్తగా నిత్యము ఎదుగుచు వచ్చింది

మనం ఒలింపిక్స్ ఆటలలో చూస్తు ఉన్నప్పుడు అందులో పరుగు పందెము, కర్ర సహాయముతో దూకుట, స్కెటింగ్స్, ఇలాంటి కష్టతరమైన ఎన్నో ఆటలలో పాల్గొనే స్త్రీ పురుషులు అయిన క్రీడాకారులు వీటిని అవలీలగా చేయటం చూచి మనం ఆశ్చర్యపోతాం. వారి యొక్క గత జీవితాన్ని మనం పరిశీలించనప్పుడు వారు అనేక గంటలు దినాలు, నెలలు మరియు సంవత్సరాలు క్రమబద్ధమైన జీవితముతో నిరంతరము అభ్యాసము చేస్తూ ఎంతో సాధన చేస్తారు. వారు తమ చుట్టూ ఉన్న పిల్లలు లాగానే అన్ని విషయాలలో జీవిస్తారు గాని ఒక ప్రత్యేక విషయములో (సాధనతో) ఉన్నతముగా ఉండాలని జీవితములో ఎదగాలని లోతైన ఆశ కలిగి ఉన్నారు. ఈ యొక్క ఆశ వీరిని ఇతరుల కంటే ఎంత గానో ముందుకు తీసుకొని వెళ్లింది. నేను చేసిన పనులే మీరును చేయుదురు అని యేసు చెప్పినమాటలు మీ జీవితములో నిజమైనప్పుడు మీరు సువార్తలను వ్యత్యాసమైన రీతిలో చదవడము ప్రారంభిస్తారు. యేసుప్రభువు చేసిన అద్భుతాన్ని మీరు చదివినప్పుడు మీరు కూడా నేను ఇది చేయగలనని చెప్పుతారు నేను రోగులను స్వస్థపరచగలను తుఫానును నిమ్మలము చేయగలను చనిపోయినవారిని లేపగలను, మనం ఈ పనులను చేస్తున్నట్లు మనమట్టుకు మనం ఊహించుకుంటాము, యేసయ్య చెప్పినమాటలు మన జీవితములో మనకు సవాలుగా మారి మన యొక్క విశ్వాసాన్ని అభ్యాసం చేయుటకు దేవుడు మనచుట్టూ ఉన్న అవకాశాలను చూడటానికి ఆయన మనకు అనుమతి యిస్తారు. మనం మన విశ్వాసాన్ని అభ్యాసం చేస్తూ ఉండగా మన యొక్క విశ్వాసము నిత్యము పెరుగుతూ అభివ ృద్ధి చెందుతుంది.

# మీ పునరాలోచనకై కొన్ని ప్రశ్నలు

1. ఎందుకని యేసయ్య ఆవగింజంత విశ్వాసాన్ని ఇష్టపడ్డారు. నేడు ఇది మీకు ఏవిధముగా ప్రోత్సహకరముగా ఉన్నది ?

2. మన యొక్క మనస్సును నూతనపరచుకొనుటకు విశ్వాసము నకు గల సంబంధము ఏమిటి ?

# 6. మన యొక్క విశ్వాసమును బలపరచుకొనుట

ఎప్పుడైతే మీ విశ్వాసము బలహీనపడినదొ : మీ యొక్క విశ్వాసము బలహీనమగుటకు ఒక కారణం ఉంది. మనకు క్రింద చెప్పబడుచున్న అంశాలను మనమట్టుకు మనం పరిశీలన చేసుకొని దైవిక జ్ఞానమనుగ్రహించమని అడగాలి, సాతాను, సహోదరులమీద నేరారోపన చేస్తాడు. మనం మనమీద నేరారోపణ నిందలు కుప్పగా వేసుకొనకూడదు.

## దేవునితో మనకు ఉన్న సంబంధము :

దేవునితో మనకు ఉన్న వ్యక్తిగత సంబంధము ఏమిటి : అనేకమైన మంచి పనులు లేదా పరిచర్య చేస్తూ దేవునితో గలిగి ఉన్న లోతైన వ్యక్తిగత సంబంధాన్ని కోల్పోయామా, విస్తారమైన పని ఒత్తిడి ఆత్మను క్షీణింప చేస్తుందని తెలుస్తుంది ఒకసామెత ఉంది. మన ప్రాధాన్యతలు మారిపోయినాయా మనం దేవుని గురించి ఏమి చేయగలము అనే ఆలోచన మన ద ృష్టికి మనమే ప్రాముఖ్యత గలవారుగా మారిపోయామా ?

ఎప్పుడు తనపనిలో నిమగ్నమైన పౌలు ఏమి చెప్పారంటే రోమా 12 : 3 మన మట్టుకు మనం దేవుడు ఏమై ఉన్నడో ఆయన మన కొరకు ఏమి చేసాడో అనే కొల పరిమాణంతో కొలచుకోవాలి గాని, మనం ఏమై ఉన్నామో మనం ఆయన కొరకు ఏమి చేయగలమో అనే దానితో కాదు.

## కుటుంబంతో కలిగి ఉన్న సంబంధము :

మన భార్య బిడ్డలతో ఉన్న వ్యక్తిగత సంబంధాన్ని మనం పరీక్షించు కోవాలి. మనం కలతను పోరాటమును అనుమతి యిచ్చయే పరీక్షించుకోవాలి.

## స్నేహితులతో ఉన్న సంబంధము :

మన చుట్టూ బలమైన విశ్వాసము గల ప్రజలతో చుట్టుముట్టబడినామా లేదా చేసే అన్ని పనులలో విషయాలతో ఆ ప్రజలు దేవుని ముందుగా నిలుపుతున్నారా. ఇతరులు తమ యొక్క అవిశ్వాసాన్ని అనుమానాన్ని మన మీద రుద్దటానికి అనుమతియిస్తున్నామా. మనం ఎవరితో కలసి ఉండాలో అనే విషయాన్ని దావీదు వ్రాసారు. కీర్తన 1 : 1-3

## పాపకరణమైన జీవనశైలి :

పాప కరణమైన జీవనశైలిని క్షమించె (అంగీకరించె) కాలములో మనం జీవిస్తున్నాం. స్త్రీ, పురుషులు యేసుని వెంబడించుచున్నాము అనుకుంటున్నారు గాని వాక్యంలో చెప్పిన హెచ్చరికను వాళ్ళు మరచిపోవుచున్నారు. పాపం చేయుచున్న ప్రజలతో మనం కలసి ఉంటే పాపంలో పడుట చాలా సులభము, దేవుడు మనలను పట్టించుకొనుట లేదని మన నిమిత్తము శ్రద్ధ లేదని మన మనస్సు తో ఆలోచించి అనేక కారణాలు చెప్పవచ్చు, గాని మన ఆత్మలను ఒప్పించలేము, సామెతలలో మనం ఏమి చదువుతాము అంటే సామెతలు 21 : 2 మన జీవితము లో పాపం ఉంటే, మనం దేవునితో సరిగా ఉన్నామని మన మనస్సును ఒప్పించగలం గాని, మన ఆత్మను ఒప్పించ చేయలేము గాబట్టి, విశ్వాసము కలిగి ఉండలేము.

మనం మన పాపాన్ని పరిక్షించుకొనుచున్నప్పుడు, దేవుడు ముందుగానే క్షమించిన పాపుల కోసం మనం మాట్లాడుట లేదుగాని ప్రస్తుత కాలపు పాపాల కోసం మాట్లాడుచున్నాం. సాతాను మనలను మన గతంను చూసుకొనునట్లుగా మనలను ప్రేరేపిస్తాది. ఎందుకంటే వాడు సహోదరుల మీద నేరారోపణ చేస్తాడు. దేవుడు మనలను క్షమించాడని చెప్పితే, మనం క్షమించబడినట్లే మనం గతంలో ఆయన ప్రతి పాపాన్ని క్షమించమని మరల అడగనవసరం లేదు. యెషయ 43 : 24 - 25 నా నిమిత్తము సువాసన గల లవంగపుచెక్కును నీవు రూకలిచ్చి కొనలేదు. నీ బలిపశువుల క్రొవ్వుచేత నన్ను తృప్తిపరచలేదు సరేగదా ( మీ స్తుతియాగములను నాయొద్దకు తీసుకొని రాలేదు) నీ దోషముల చేత నన్ను ఆయాసపెట్టితి. నేను నేనే నా చిత్తము సారముగానే యతిక్రమములను తుడిచివేయుచున్నాను. నేను నీ పాపములను జ్ఞాపకము చేసికొనను.

మనం మరల మరల మన గతంలోనికి వెళ్ళుచు మన తప్పిదాలతో దేవుని యిబ్బందిపెట్టుట, ఆయన యొక్క ప్రణాళిక కాదు. మీజీవితములో సమస్య ఉన్నట్లు మీరు తెలుసుకుంటే మీరు మీ భార్యను గాని స్నేహితుని గాని మీ జీవితంలో పాపం ఉందని అడగవద్దు, దానికి బదులుగా దేవుడు ఆ పాపాన్ని తీసివేయాలని అడగండి ఏ పావంఅయితే నీ జీవితములో నిన్ను నీవు సమర్ధించుకుంటున్నావో. నీవు ఆ పాపాన్ని విడిచిపెట్టి దేవుడు నీతో మాట్లాడలేదని ఎదురుచూస్తు ఆయన స్వరాన్ని వినుటకు సిద్ధపడాలి. ఒకవేళ నీ జీవితములో పాపం ఉండే 1 యోహాను 1:9

## క్షమించలేని స్థితి :

యేసు ఏమని చెప్పారంటే మార్కు 11: 24 ఈ విషయము చెప్పగానే ఆయన వెనువెంటనే చెప్పిన విషయము ఏమిటంటే, మార్కు 11 : 25 క్షమించడము అంటే ఏది జరగనట్లు నటించడము కాదు గాని జరిగిన దానిని అర్ధం చేసుకొని, ఆ వ్యక్తిని ఆ చుట్టూ ఉన్న పరిస్థితులకు సృహగలిగి క్షమించుట.

పేతురు క్షమాపణ గూర్చి యేసయ్యను ఏమి అడిగాడో మీకు జ్ఞాపకముందా మత్తయి 18 : 21-22 ప్రతివిషయము కాగితము మీద వ్రాసుకొని, 77 సార్లు అయినదీ లేదా లెక్క పెట్టి క్షమించమని కాదుగాని, క్షమించమని అర్ధం కాదు మనం 77 సార్లు క్షమించుట అనేది నేర్చుకుంటే, ఆ క్షమించే పద్ధతిని అలవర్చుకుంటామని అర్ధం.

మనం త్వరగా క్షమించడము అలవాటు చేసుకోవాలి. విశ్వాసులుగా మనం అనేకసార్లు

తృణీకరించబడి, మోసగించబడి గాయపరచబడతాము. మన యొక్క పని ఏమిటి అంటే మనం దేవునితో దాపరికం లేని మంచి సంబంధము కలిగి ఉండి త్వరగా క్షమించేవారిగా ఉండాలి

## మీరు పరిగనించవలసిన ప్రశ్నలు :

మనం కొన్ని ప్రత్యేకమైన విషయాలపైన దేవునియందు నమ్మిక ఉంచి మన విశ్వాసము బలహీనమైనది అని, అనిపించినప్పుడు మన విశ్వాసం దేవుని వాక్యం మీద కట్టబడినదా లేదా అని పరీక్షించుకోవాలి, మనం 4 ప్రశ్నలను, మన మట్టుకు మనమే ప్రశ్నించుకోవాలి.

1. నా యొక్క పరిస్థితిని బట్టి దేవుని వాక్యం ఏమని చెప్పుచున్నది ?

   దేనికోసమో ఇది సామాన్యమైన వాక్యంగా ఉండకూడదు, గాని స్పష్టమైన దేవుని వాక్యంగా ఉండాలి, ఏ లేఖన భాగాలమీద మన విశ్వాసము ఆధారపడి ఉండాలి. దేవుని వాక్యం ఇలా సెలవిస్తుందని ఉండాలి గాని ఈ విషయము పై దేవుని వాక్యం ఏమైన చెప్పుచున్నదా అని ఉండకూడదు.

2. మన అనుమానం అనే నీడ కన్న ఎక్కువగా దేవుని వాక్యన్ని ఎక్కువగా నమ్ముచున్నామా ? యాకోబు 1 : 6-8

3. మనం చూసే దానికన్నా అనుభవించెదానికన్నా లేదా ఇతరులు చెప్పే దానికన్నా దేవునివాక్యం నిజమని నాకు తెలుసా? రోమా 3 :4

4. దేవుడు తన వాక్కును నాపట్ల చేస్తాడని నేను చెప్పవచ్చా ? యేసు ప్రభువు మనకు ఏమి వాగ్ధానము చేసారంటే యిది మన అందరికి వర్తించును. మత్తయి 21:22

## విశ్వాసము లో బలము పొందుట :

యేవేలు గ్రంథములో మనం ఏమి చదువుతాము అంటే యోవేలు 3 : 10 అపోస్తులుడైన పౌలు ఏమి వ్రాసారంటే 2 కొరింధీ 12 : 10 యేసుక్రీస్తుతో(లో) మనం, మన ప్రతి బలహీనతను బలంగా మార్చుకోవచ్చు.

## వాక్యం చదువుటకునే సమయాన్ని కేటాయించండి.:

మనం దేవుని వాక్యాన్ని చదువుటలో మన సమయాన్ని గడుపుట ద్వారా మరి ప్రాముఖ్యముగా ఆయన వాగ్ధానాలను చదువుట ద్వారా మనం మన విశ్వాసాన్ని కట్టుకొనవచ్చును వీటిని చదివి వాటిని మన కివ్వబడిన వాగ్ధానాలుగా మార్చుకోవాలి.

వినుట వలన విశ్వాసము కలుగును, వినవలసింది దేవుని వాక్యమే. కాబట్టి మీ విశ్వాసము బలహీనంగా ఉంటే దేవునివాక్యం చదువుటలోను వినుటలోను సమయాన్ని గడపవలెను. ఫిలిప్పీ

పత్రికలో మనం ఏమి చదువుతాము అంటే ఫిలిప్పు 4 :8-9

## యోదుడువలె మారు :

మనం ఒక కష్టతరమైన అసాధ్యమైన పరిస్థితిలో ఉంటే ఈ ప్రపంచము రెండు విషయాలను చేయమని చెప్పుతాది. అయితే పోరాటములో లేక పారిపోవుటలో గాని విశ్వాసములోని నిలబడుట ద్వారా మన యొక్క విశ్వాసము అభివృద్ధి చెందుతాది. విశ్వాసులు అందరు తమ మట్టుకు తమ ప్రోత్సహించుకొని యుద్దము చేయవలసిన సమయమిది.

పౌలు ఎఫెసీ పత్రికలో ఏమి వ్రాసారంటే ఎఫెసీ 6 :13,14 ఒక వేల యోర్ధాను లేకుండా మనం కవచము ధరించుకోవలసిన అవసరము లేదు. మొదటి తిమోతి పత్రికలో మనం ఏమి చదువుతాము అంటే 1 తిమోతి 6 : 12

అపోస్తులుడైన పౌలు దీనిని మంచిపోరాటముగా అభివర్ణించారు. విజయము లభించెతేనేగాని, అది మంచి పోరాటమని చెప్పలేము ఈ యొక్క పోరాటం విశ్వాసముతో మాత్రమే మనం పోరాడాలి, మన యొక్క పోరాటం రక్తమాంసములతో కాదుగాని, వాయుమండలపు చీకటి శక్తులతో. పౌలు మనకి ఏమి జ్ఞాపకము చేసారంటే ఎఫెసీ 6 : 12 అపోస్తులుడైన యాకోబు ఏమి వ్రాసాడంటే యాకోబు 4 : 7 మనం విశ్వాసపు ఆయుధాలు వాడుట ద్వారా మాత్రమే గెలవగలము మన యొక్క విశ్వాసము శత్రువు యొక్క బలమైన దుర్గము పై మనకు విజయాన్నిస్తాది. 2 కొరిందీ 10 : 4

## నీ యొక్క శత్రువును తెలుసుకో :

మీ యొక్క విశ్వాసానికి నిజమైన శత్రువు ఎవరు ? మనమే, మన మట్టుకు మనమే, బెదరిపోయినప్పుడు మన మనసు (మెదడు) మన ఆత్మకు విరోధముగా పోరాడినప్పుడు మన ఆలోచనలు దేవుని వాక్యం మీద ఆదారపడకుండ ప్రకృతి సంబంధముగా ఉంటే అప్పుడు మన విశ్వాసానికి మనమే శత్రువులము. మనం పేతురు వలె నీళ్ళమీద నడచినప్పుడు మన కళ్ళను, ఆత్మ మండలము మీదనుంచి తీసివేసి చుట్టు జరుగుతున్న ప్రకృతి సంబంధమైన పరిస్థితులవైపు చూచినప్పుడు మన యొక్క విశ్వాసానికి మనమే శత్రువులుగా మారతాము. అపోస్తులుడైన పౌలు ఏమి వ్రాసాడంటే 2 కొరింధీ 3 : 5 వీటిని మనం వాస్తవముగానే చూడాలి

## దేవుని స్తుతించండి :

మనం జవాబు పొందకముందే ఆయనను స్తుతించాలి. అదే నిజమైన విశ్వాసము మనం సంతోషముగా ఎదురు చూస్తు సమయము గడపాలి. 2 దిన వృత్తా మన యొక్క జవాబు పొందకుండానే స్తుతివలన కలుగు ప్రయోజనాలను వివరించేఅద్భుతమైనది బైబిల్‌లో చూడవచ్చు. యెహోషాపాతు రాజుమీద ఇశ్రాయేలీయుల మీద ముగ్గురు రాజులు ఏకమై దండెత్తి వచ్చారు. అప్పుడు మనం ఏమి చదువుతామంటే 2 దిన వృత్తా 20 : 15 -22 ఇశ్రాయేలు ప్రజలు తమ యొక్క సమస్యకు జవాబు చూడకముందే అరుస్తూ కేకలు వేయుచు బిగ్గరగా దేవుని స్తుతించారు వారు సాతాను మీద అరవలేదు,

దేవుని తమ పక్షాన్ని పనిచేయమని అడగలేదు వారు దేవుని స్తుతించారు, దేవుడు వారికి విజయాన్ని అనుగ్రహించారు మనం అ యొక్క కథను పూర్తిగా చదివి తే ఇశ్రాయేలీయులు యుద్దము చేయకుండా ఏ శత్రువులు తమలో తామే చంపుకొని నాశనమైనారు. యుద్ధము అనేది ఆత్మ మండలములోనిది ఎప్పుడైతే వారి యొక్క మన సులతో (మెదడు) యుద్ధము జరుగుతుందో వారు దేవుని స్తుతించుట ప్రారంభించారో, ఆయన వారి శత్రువులను నాశనము చేసారు.

## విశ్వాసము నిండిన జీవితపు గుణ లక్షణాలు :

ఒక సంపూర్ణమైన జీవనశైలి : విశ్వాసములో జీవించడము అనేది ఒక పరిపూర్ణమైన జీవనశైలి దీనికేమి సులువైన సూత్రం లేదు విజయానికి 7,8,.........10 మెట్లు లేవు మనము ప్రతిరోజు దేవుని పై మరియు ఆయన వాక్కు పై విశ్వాసము ఉంచాలి. హొమనం అపోస్తులుడైన పౌలుతో ఈ విధముగా చెప్పాలి. 2 కొరింధీ 10 : 3-5 మనం చదువుచున్న విశ్వాసం నిరంతరము ఉండే శాస్వతకాలం నిలచె రోజు వెంబడి రోజు వచ్చే విశ్వాసం (కలిగే విశ్వాసం) 1 పేతురు లో మనం ఏమి చదువుతామో అంటే 1 పేతురు 5 : 6-7 నిర్గమ కాండములో మనం ఏమి చదువుతాము అంటే నిర్గమ 14 : 13-14

## మీయొక్క పనులనుండి విశ్రమించుడి :

విశ్వాసపు జీవితము యొక్క ఒక గుణలక్షణం హెబ్రి గ్రంథ కర్త మనకు తెలియచేస్తున్నాడు. హెబ్రి 4 : 10 మన విశ్వాసపు జీవితాన్ని జీవించు ఉన్నప్పుడు యికమీదట మన సొంతపనులమీద నమ్మిక ఉంచము. హొబాహాటముగా వేషధారణకు చెందిన మనుషుడు చెప్పే కార్యక్రమాలుగాని, మరి ఏ ఇతర విషయాలను గాని మనం ప్రక్కన పెడతాము. ఇకమీదట మనం శరీరము చేత ప్రేరేపించబడే శక్తితో పనిచేయుము.

మనం దేవుని స్వరాన్ని విని ఆయన కోరుకొనే పనులే చేస్తాం యేసయ్య ఏమి చెప్పారంటే యోహాను 5 : 19 లోనికి ప్రవేశించడానికి జాగ్రత్త కలిగియుండుట మన విశ్వాస జీవితము అనేది జాగ్రత్తగా ఉండవలసినది హెబ్రి 4 :11 మనం కూర్చుని ఏమి చేయకుండ గడిపే జీవితము కాదుగాని మనం పాపబీతి గలిగి నిరంతరము శ్రమపడుచు ఒక సరియైన లక్ష్యం తో మంచి ఉద్దేశ్యము చేయుటకు సరియైన ప్రయత్నం చేయాలి. పేతురుగారి యొక్క మాటలు నా మనస్సుకు జ్ఞాపకము వస్తుంది 1 పేతురు 5 : 8-9

## వాక్యాన్ని అర్ధము చేసుకోవడము :

విశ్వాస జీవితము అనేది పూర్తిగా దేవుని వాక్యముపైన ఆధారపడి ఉంది. హెబ్రి 4 : 12 మనం దేవునియొక్క వాక్యాన్ని పూర్తిగా తెలుసుకొని దానిని మన ప్రేరేపణలతో కనబడనివ్వాలి. ఈ యొక్క వచనముతో దేవుని వాక్యం గురించి అనేకమైన విషయాలు చెప్పబడ్డాయి. అది జీవించేది, అది శక్తివంతమైనది, అది ప్రాణా ఆత్మలను విభజించువాడియైన ఖడ్గం వంటిది, అది మన హృదయ తలంపులను శోధించును, దేవుని వాక్యం యొక్క సంపూర్ణ జ్ఞానం మన జీవితానికి సమ తుల్యం చేకూర్చుతుంది.

## యేసుప్రభువుని ప్రధాన యాజకుడిగా తెలుసుకో :

హెబ్రి 4 : 13-15 నీవు నేను ఎవరిమో యేసయ్యకు నిజముగా తెలుసు. ఆయనకు మన జయాపజాయలు తెలుసు. యేసు ప్రభువు ఈ లోకంలో జీవించనందున ఆయన కూడా మనవలె శోధించబడ్డాడు. మన దేవుడు మన నుంచి మరియు మన శోధనలనుంచి ఎంతో దూరంగా పూర్తిగా వేరై లేరు రోమీయులకు వ్రాసిన పత్రికలో మనం ఏమి చదువుతాం అంటే, రోమ 8:34, 35, 38,39 ఆయన సన్నిధిలో ధైర్యముగా ప్రవేశించు : హెబ్రి 4 : 16 మనం విశ్వాసపు జీవితాన్ని జీవించినప్పుడు దేవుడు యిచ్చిన అసాధారణమైన సమాధానముతో నడుచుచూ ఆయన యొక్క వాక్యన్ని మరియు ఆయనతో ఉన్న సంబంధము తెలుసుకున్నప్పుడు మన యొక్క అవసరమైన సమయములో దేవుని సన్నిధికి ధైర్యముగా వెళ్ళగలం

## మీ యొక్క పునరాలోచనలకై ప్రశ్నలు

1. మీ యొక్క స్థితి బల పరచబడుటకు చేయవలసిన 4 పనులు ఏమిటి?

2. విశ్వాసము నిండిన జీవితము యొక్క గుణ లక్షణాలు ఏమిటి?

# 7. విశ్వాసము యొక్క శత్రువులు

## పరిచయము :

విశ్వాసము అనే అంశము వచ్చినప్పుడు ఎంతోమంది అంతులేని ఎన్నో సమస్యలను చూస్తారు. వారు దేవునికి యిష్టమైన విశ్వాసములో జీవించాలని కోరుకుంటారు, గాని నిరంతరము ఆ విశ్వాసము మరియు అనుమానముతో యుద్దము చేస్తుంటారు. చాంద్రరోగం పట్టిన చిన్నపిల్లవని తండ్రివలె అనేకమంది ఏడుస్తున్నారు మార్కు 9 : 24 వారు ప్రయాణం చే విశ్వాసమార్గం శత్రువులతో ఎంతగా నిండినది అంటే వాళ్ళు దేవుని నిజంగా విశ్వసించడానికి నిరంతరం యుద్దము అనుభవిస్తారు. హెబ్రీ గ్రంధకర్త మన విశ్వాసములో మంచి పోరాటము చేయాలని తెలియచేసారు. హొఈ యొక్క శత్రువులతో కూడా మనం మంచి పోరాటము పోరాడవచ్చు ఎప్పుడైతే మనం విడిచిపెట్టకుండ దేవుని వాక్యాన్ని ధ్యానం చేస్తు మన విశ్వాస కండరాలను బలపర్చుచు పోరాడుతూ ఉంటే మన విశ్వాసపు జీవితములో అత్యధికమైన విజయాన్ని అనుభవించగలము.

మన భావోద్రేకాలతో మరియు పనులతో కూడా అనేకమైన విశ్వాసపు శత్రువులు ఉన్నారు ఈ యొక్క శత్రువులను అర్థం చేసుకొని వారిని ఓడించె మార్గాలను తెలుసుకోవడము విజయవంతమైన జీవితానికి తాళపుచెవులు.

మన విశ్వాసానికి శత్రువులు అనేకమైన మార్గాలతో ప్రవేశిస్తారు. పరిశుద్దాత్మ దేవుడు మన జీవితములో ఈ విషయాలను తెలియచేసేటప్పుడు మనం మన పాపాలను ఒప్పుకోని దేవుడు యిచ్చే క్షమాపణ పొందుకోవాలి.

దేవుడు యిచ్చే వాక్య ప్రత్యక్షతతో, ఈ యొక్క సమస్యలు మన జీవితం మీద ప్రభావము చూపకుండా మనయొక్క మనస్సులో (మెదడు) బలమైన దుర్గాలను కట్టుకోవాలి.

మన యొక్క విశ్వాసానికి మొట్టమొదట శత్రువు మన ఆత్మ మండలములోని విషయాలతో చర్చించాలి మన యొక్క బావోద్రేకాలను దేవుని వాక్యం తో అను సందానం చేయాలి.

## దేవుని యొక్క వాక్యం తో మన భావోద్రేకాలను అనుసంధానం చేయుట

భయం : ఒక వేళ మనం భయాన్ని మనలో ఉండుటకు అవకాశం యిస్తే, అది మనలను దేవుని చిత్తం నెరవేరకుండ ఆపుతుంది. దేవుని చిత్తం చేయుటకు కావలసిన విశ్వాసం మనలో

లేకుండా ఆపుతుంది. గ్రీకు భాషలో భయము అనే పదానికి అర్థం ఏమిటంటే శత్రువుని చూచి భయపడుట, దిగులు చెందడము, బెదిరిపోవుట, మరియు పారిపోవుట మనం ఒకేసారి భయములోను, విశ్వాసములోను నడవలేము, భయం మరియు విశ్వాసము సమాచారం మీద కట్టుబడుతుంది. విశ్వాసమనేది దేవుని యొక్క వాక్యం జ్ఞానం మీద కట్టబడుతుంది. శత్రువు యొక్క భయము వలన, చెడ్డ సమాచారం వలన మరియు పంచేంద్రియాలు సేకరించె సమాచారం వలన భయము కలుగుతుంది

పరిష్కారము : భయపడవద్దు అనే మాట దేవుని వాక్యంలో (పరిశుద్ధ గ్రంథము) కొన్ని వందలసార్లు వ్రాయబడినది. భయము మనలోనికి ప్రవేశించుటకు ప్రయత్నము చేస్తే మనం ఆపోస్తులుడైన పౌలుగారు వ్రాసినదానితో అంగీకరించాలి. 2 తిమోతీ 1 : 7 మనం భయము అని ఆత్మను నియంత్రించి యేసునామములో దానిని బయటకు పొమ్మని ఆజ్ఞాపించాలి, గొప్పవిశ్వాసపు మాటలను పలకాలి. హెబ్రి 13 : 6 యెషయా 54 : 14 కీర్తన 56 : 11 మనం ప్రేమలోనిలచి యుండాలి. 1 యోహాను 4 : 18

పనికిరాని అనుభవం : నేరారోపణ, అపరాధభావం మరియు నేను దేనికి పనికిరాను అనే ఆలోచనలు, ఇవి అన్ని విశ్వాసానికి ప్రధానమైన శత్రువులు. అనేకమంది నిత్యం శత్రువు యొక్క నిందలతో పీడించబడుతున్నారు ప్రక 12 : 10

పరిష్కారము : శత్రువు యొక్క నేరారోపణ వాడి యొక్క ఆలోచనలు మరియు తలంపులు పడద్రోయబడాలి, లేక త ృణీకరించబడాలి 2 కొరింధీ 10 : 5 క్రీస్తు తన యొక్క నీతిని మనం ఆపాదించారు కాబట్టి మనం నీతిమంతులము అయినాము. 2 కొరిందీ 5 : 21, రోమా 8 : 1 ఇప్పుడు మనం పరిపూర్ణమైన విశ్వాసము మీద నమ్మికను అనుభవించాలి హెబ్రి 10 : 22 మన మట్టుకు మనం దేవుని వాక్యం లో పరిపూర్ణంగా నిండి యుంటే మరి ప్రాముఖ్యముగా పైన చెప్పబడిన వచనాలలో మనం పనికిరాము అనే ఆలోచనను అది జయించుతాది. మనం ఎంతకాలం అయితే పనికిరాని ఆలోచనలను అనుమతిస్తామో అప్పటి వరకు బలమైన విశ్వాసాన్ని కలిగి ఉండలేము.

## మన యొక్క పనులను దేవుని యొక్క వాక్యానికి అనుసంధానము చేయాలి. :

క్షమించుటతో వైఫల్యం చెందుట : అంజూరపు చెట్టు కోసం మరియు కొండలకు సహితము కదిలించగల విశ్వాసము కోసం యేసు బోధించిన విషయాన్ని మార్కు వ్రాసెను తరువాత వెంటనే ఆయన చెప్పిన ఈ మాటలను వ్రాసారు. మార్కు 11 : 24,25 మీ యొక్క మనసులో చేదు అనుభవాలను కోపము, గాయాలను మరియు ఇతరులను క్షమించలేని స్థితిని గలిగి ఉండే ఎప్పుడు అనుమానాలు అవిశ్వాసాలే ఉంటాయి. ఇతరులను క్షమించలేక పోవడం మరియు అవిశ్వాసం మనలను దేవుని నుంచి దూరం చేస్తాయి

**పరిష్కారము :**

మత్తయి 6 : 14-15 క్షమించలేని ఏ పరిస్థితికైన పరిష్కారము క్షమించుటయే. తప్పుచేసిన వ్యక్తి క్షమాపణకు అర్హుడని లేదా అతడు క్షమించమని అడిగాడుగాబట్టి అని కాదు గాని, క్షమించుట

అనేది స్వచ్ఛతతో కూడిన పని అని ఎప్పుడు జ్ఞాపకము ఉంచుకోండి. మనం క్షమించడానికి నిర్ణయము తీసుకున్నామని ఆ విధేయతతోకూడినపని మనలను స్వాతంత్రులునిగా చేస్తాది. కొలస్సీ 3 : 13

## నేరాలను తీసుకొనుట (భరించుట) :

యేసుప్రభువు దోనెలో పండుకొని నప్పుడు బలమైన గాలి వీచగా శిష్యులు యేసునొద్దకు వచ్చి ఆయనను లేపి బోదకుడ మేము నశించిపోవుచున్నాం నీకు చింత లేదా ? మార్కు 4 : 37 - 38 వాళ్ళు కోపం తెచ్చుకొని, వాళ్ళు నశించిపోవుచుండగా ప్రభువు వారిని పట్టించుకోలేదని నేరం మోపారు.

అనేకమంది ప్రార్ధన చేస్తారు గాని దేవుడు వాటికి జవాబు యిచ్చినట్లుగా లేదు దేవుడు వారి పరిస్థితిని మార్చగలడు గాని ఆయన మార్చలేదు గాబట్టి వారు కోపగించుకున్నారు. అనేకమంది శిష్యులతో కలిసి ఈ విధముగా చెప్పుచున్నారు ప్రభువా నేను ఎటువంటి కష్టతరమైన పరిస్థితిలో ఉన్నప్పటికి నీవునన్ను పట్టించుకోవా?

## పరిష్కారం :

జీవితములో ఎదుర్కొనే అగ్నివంటి శ్రమలు మన విశ్వాసాన్ని పెరిగేలా చేసే అవకాశాలు 1 పేతురు 4 : 12-13 యేసుప్రభువు యొక్క బాధను విని మత నాయకులు అభ్యంతరము పడినారు ఆ అభ్యంతరమును బట్టి వారు యేసును నమ్మక ఆయన వారి జీవితములో చేయదలచిన అన్ని కార్యాలను పోగొట్టుకున్నాం. మత్తయి 13 : 54-57 ఇతరుల మీద అభ్యంతరము కలిగి ఉండుట అనేది మనలను దేవుని యొక్క అద్భుతములను పొందకుండ ఆటంకము పరుస్తాది. మరల దీనికి జవాబు ఏమిటి అంటే ఇతరులమీద ఉన్న అభ్యంతరాలను విడిచిపెట్టివారిని క్షమించుటయే.

## హృదయ కాఠిన్యం :

మన యొక్క హ ృదయాలను ఇతరులనుండి గాని లేదా దేవుని వద్ద నుంచిగాని, తెరవకుండ ఉంచితే మనం మూర్కత్వము గలిగి, సందేహించే హృదయ కాఠిన్యము యొక్క గుణ లక్షణాలు కలిగి ఉంటాము. క్షమించక పోవడము అనేది హృదయాన్ని కఠిన పరుచును మార్కు సువార్తలో యేసుప్రభువు అవిశ్వాసాన్ని గద్దించడము మాత్రమే చేయలేదు గాని హృదయ కాఠిన్యంతో అనుసంధానము చేసారు. మార్కు 16 : 14 ప్రతి మనిషి కూడ గాయపరచబడి తృణీకరించబడి ఏదో ఒక పరిస్థితిలో అభ్యంతరము చెంది ఉంటారు. నేను ప్రార్ధన చేసాను గాని ఏమి జరగలేదని అనే మాట మనం అనేక సార్లు వింటాము ఆ వ్యక్తి మరల గాయపరచబడకుండా తన్ను తాను భద్రపరచుకొనుటకు తమ యొక్క ఆలోచనలు చుట్టు గోడలు నిర్మించుకుంటారు.

## పరిష్కారము :

మన యొక్క కాపుదలకు మనం నిర్మించుకొనే గోడలు దేవుని నుంచి మనలను వేరు చేస్తాయి. దీనియొక్క పరిష్కారము ఏమిటి అంటే మనం ఈ గోడలకు పడద్రోసి ఆయన మన హృదయాలను సున్నితముగా మార్చాలని ప్రార్ధన చేయాలి. యెహెజ్కేలు 18 : 31 కీర్త 51 : 10

**అవిధేయత :**

రాజైన సౌలుకి ప్రవక్త అయిన సమూయేలుకు మధ్య ఘర్షణ జరిగింది సౌలు దేవునికి లోబడకుండ ప్రజలకు కావలసినది చేసాడు.

**సౌలు యొక్క అవిధేయత :**

దేవుడు సమూయేలు ప్రవక్త ద్వారా రాజైన సౌలును అమాలేకీయులను మరియు వారికి కలిగిన సమస్తాన్ని సంపూర్తిగా నాశనము చేయాలని చెప్పారు. సౌలు అమాలేకీయులను హతమార్చారు గాని వారియొక్క సంపదను దోచుకొని వారి యొక్క రాజును బానిసగా బందించారు. దీని నిమిత్తము సమూయేలు సౌలును ప్రశ్నించగా, అతను యెహోవాకు బలి అర్పించుటకు ప్రజలు దీనిని తీసుకొని వచ్చారని జవాబు యిచ్చారు. 1 సమూయేలు 15 : 20,21 అందుకు సమూయేలు బలులు అర్పించుట కంటే ఆజ్ఞను గైకొనుటయు, పొట్టేళ్ళ కొవ్వు అర్పించుటకంటే మాట వినుటయు శ్రేష్టము 1 సమూయేలు 15 : 24 సౌలు అవిధేయతతో తిరుగుబాటు చేసినప్పుడు తనయొక్క తప్పును ఇతరుల మీద మోపి ఆయొక్క తప్పు మంచి ఉద్దేశముతో చేసినట్టుగా కనబడుటకు, యెహోవాకు బలులు అర్పించుటకు అని చెప్పెను. చివరగా ఎంతగా దిగజారాడంటే తన దేవుడైన యెహోవాను తృణికరించాడు, నీ దేవుడైన యెహోవాకు అనే మాటలను 1 సమూయ 15 : 21 వచనాలలో చూడవచ్చు, అతని యొక్క అవిధేయత దావీదును రాజుగా అభిషేకించుటకు మరియు సౌలు యొక్క మరణము వరకు తీసుకొని వెళ్లింది.

**ఇశ్రాయేలు పిల్లల యొక్క అవిధేయత :**

పది మంది వేగులవారు చెడ్డ వార్తను తీసుకొని వచ్చినప్పుడు ఇశ్రాయేలీయుల పిల్లలు దేవుని యొక్క శక్తిని నమ్ముటకు తిరస్కరించారు.  ఐగుప్తు ప్రజలకు కలిగిన తెగులును,  ఎర్రసముద్రము రెండు పాయలు అగుటకు, దేవుడు అసాధారణముగా వారికి అరణ్యములో ఆహారమును, నీటిని యిచ్చి, పగటి వేళ ఎండ తగలకుండ మేఘస్తంభము గాను, రాత్రివేళ వెలుగునిచచ్చుటకు అగ్నిస్తంభముగా నుండి దేవుడు తన శక్తిని కనపరచెను, వారి బట్టలు చిరిగిపోలేదు, వారి చెప్పులు అరిగిపోలేదు, అయినవారు దేవునికిని మరియు మోషేకు విరోధముగా తిరుగుబాటు చేసిరి. వారు అజ్ఞానముతో బ్రతిమాలుకొలేదు, దేవుడు ఆ దేశంను స్వాధీనపరచుకోండి అని చెప్పిన, ఆ విషయము వీరికి తెలిసినది కాదు. వారి పక్షాన్ని అద్భుత మహాత్కర్యాములు చేయు దేవుని శక్తి తెలిసినప్పటికి, అయినను వారు దేవుని తృణీకరించారు.  హెబ్రి పత్రికలో మనం ఏమి చదువుతాము అంటే హెబ్రి 4 : 6 దేవుని చిత్త ప్రకారము నడవకుండ వారు కనపరచిన ఆలోచన పూర్వకమైన అవిధేయతను బట్టి వారు అందరు అరణ్యములో చనిపోయారు.

**పరిష్కారము :**

మన జీవితములో ఒక విషయములో దేవునికి అవిధేయత చూపించి మీరొక విషయములో విశ్వాసాన్ని కనపరచలేము.  మన అవిధేయతకు కారణాలు చెప్పలేము. లేదా ఇతరులమీద దోషము మోపలేము. అవిదేయతకు ఉన్న ఏకైక జవాబు ఏమిటంటే మన పాపాలను ఒప్పుకుండా దేవుడు మనలను

క్షమిస్తాడు 1 యోహాను 1 : 9 ఇశ్రాయేలియులను తన తరమువలె మనం కూడ ఒక తీర్మానము తీసుకొని ఈ విధముగా చెప్పుదాము యెహోషువా 24 : 24 అనుమానం మరియు అవిశ్వాసము : అనుమానం మరియు అవిశ్వాసము ఈ రెండు కూడా ఒక రీతిగా ఉండి విశ్వాసమునకు బద్దశత్రువులుగా ఉంటాయి. అనుమానం యొక్క నిర్వచనము ఏమిటంటే సరియైన తీర్మానము సమర్పణ లేకుండ ఒక విషయము పై సందేహించుచు, అనుమానానికి త్రోవ యిచ్చుచు, స్థిరమైన నమ్మిక లేకుండ డోలయమానమునకు త్రోవనిచ్చుట. అనుమానం అంటే భయపడుచు నిశ్చయత లేకుండా సందేహించుట. అపనమ్మిక అంటే, విశ్వాసము లేకుండ పోవడము దేవుని యొక్క వాక్యం పై అజ్ఞానం : అవిశ్వాసమునకు ఒక ప్రధాన కారణం ఏమిటంటే ఒక విషయముపై దేవుని యొక్క వాక్యం ఏమి చెప్పుతుందో అని తెలియక పోవుట మనం బాగా గౌరవించువారి యొక్క బాధను బట్టి యిది కలిగి ఉండవచ్చు. హోషేయ ఏమి వ్రాసారంటే హోషెయా 4 :6 అపోస్తులుడైన యోహాను తక్కిన శిష్యులు ఖాళీ సమాది వద్దకు వచ్చి చూచినమ్మిరని వ్రాసారు. యెహాను 20 : 8,9 అతనికి వాక్యం తెలియదు గాబట్టి అతడు నమ్మకముందు విశ్వసించకముందు ఖచ్చితముగా చూడాలి. మనం విశ్వసించాలంటే ముందుగా వాక్యం తెలుసుకోవడము ముఖ్యమైన పని.

## మన ప్రకృతి సంబంధమైన పంచేంద్రియాల ప్రకారము నడచుకొనుట :

ఇతర శిష్యులు కూడి ఉన్నచోటుకు తోమా కూడ వచ్చాడని మనం అదే అధ్యయములో చదువుతాము యెహాను 20 : 25 అప్పుడు యేసయ్య తోమా వద్దకు వచ్చి ఈ విధముగా చెప్పెను. యెహోను 20 : 27-29 ఈ రోజు యేసయ్య మనతో కూడా చెప్పుచున్నారు. చూచి నమ్మిన వారు కన్న చూడకనమ్మిన వారు ధన్యులు.

నేను ఆయన గాయాలలో నా వేలు పెట్టి చూస్తే గాని నేను నమ్మనని తోమా చెప్పారు. ఆపనమ్మిక అనేది మన పంచేంద్రియా జ్ఞానం మీద ఆధారపడుట యొక్క ప్రతిఫలం వాక్యం తెలుసుకొనే దానిమీద కాదు గాని, మనం చూసేదానిమీద మాత్రమే ఆధారపడి ఉంటాది దేవుని వాక్యం తెలుసుకొనుట ద్వారా మాత్రమే విశ్వాసము కలుగుతుంది.

## హృదయ కాఠిన్యం :

యేసయ్య తన శిష్యుల యొక్క అపనమ్మికను మరియు హృదయ కాఠిన్యంను గద్దించారు. మత్తయి 13 : 57, 58 పేతురూ యేసుని వద్దకు నీళ్ళమీద నడుచుచూ వెళ్ళు చుండగా అతని దృష్టి ఆయనమీదనుంచి తొలగించి తన చుట్టూ ఉన్న పరిస్థితుల వైపు (గాలి, తుఫాను) చూసి భయపడి మునిగి పోసాగగా వెంటనే యేసయ్య మునిగిపోవుచున్న పేతురు చెయ్యిని పట్టుకొన్నారు. మత్తయి 14 : 31 మనం ఎప్పుడైతే చుట్టూ ఉన్న ప్రకృతి సంబంధమైన పరిస్థితుల వైపు చూస్తు, యేసయ్య మీద నుంచి మన దృష్టిని తీసివేస్తామో మన భౌతిక నేత్రాలతో ఏదైతే చూస్తామో అప్పుడు సందేహము లోనికి ప్రవేశిస్తుంది.మత్తయి. 21 : 18-22 మార్కు కూడ తన సువార్త లో హృదయములో సందేహించకపోవడము అనే విషయానికి ప్రాముఖ్యతగా వివరించారు మార్కు 11 : 23

## ప్రత్యనయమును అంగీకరించుట :

దొంగనోట్లు ముద్ర వేయువారు దానిని అసలైన నోటుగా తయారు చేయడానికి ఎంతో వీలు అవుతాదీ. అంతగా ప్రయత్నము చేస్తారు. సాతాను కూడా చాలా తెలివిగామన విశ్వాసపు, ప్రత్యనయములను అంగీకరించుటకు మోసగిస్తున్నాడు.

## నిరీక్షణ :

హెబ్రీ గ్రంధకర్త ఏమి వ్రాసారంటే హెబ్రీ 11 : 1 మనకు గల పాఠములలో నిరీక్షణ కోసం మాట్లాడుకున్నాం. గాని ఈ పాఠంలో అది విశ్వాసానికి ప్రధానమైన శత్రువుగా గుర్తించాలి. మన యొక్క నిరీక్షణ విశ్వాసముగా మారితేనే గాని మనకు జవాబు రాదు. భవిషత్తులో ఏదో ఒక సమయములో నాకు జవాబు వస్తుంది. అనే నమ్మికను. ఇప్పుడు జవాబు వస్తుందని మలచాలి. యేసయ్య ఏమి చెప్పారంటే మార్కు 11 : 24 ఆయన పొంది ఉన్నమని నమ్మమన్నారు గాని నిరీక్షించమనలేదు. మానసిక (అంగీకారం) ఒప్పందము : మెదడు అనేది అద్భుతమైన పరికరము గాని అది మన విశ్వాసానికి అడ్డుబండగాను ఉండవచ్చు, ప్రకృతి సంబంధమైన మనస్సు ఆత్మ మండలములోని విషయాలను గ్రహించలేదు. మనమనస్సు (మెదడు) దేవుని వాక్యాన్ని చదివి అర్థం చేసుకోవడానికి కష్టపడవచ్చుగాని అది ఆత్మ స్వాదీనములోనికి రావాలి.

ప్రకృతి సంబంధమైన మెదడు దేవుని మర్మాలను గ్రహించలేదు. 1 కొరింధీ 2 : 14 మనం నమ్మే రెండు రకాలైన విషయాలు ఉన్నాయి. ప్రకృతి సంబంధమైన మానవ వాస్తవాలు లేదా దేవుని వాక్యంలో బయలుపరచబడిన సత్యం మనం ప్రకృతి సంబంధముగా పంచేద్రియాలతో గ్రహించే భౌతిక సంబంధమైన విషయాలు ఉన్నాయి. లేదా ఆత్మీయ ప్రత్యక్షతతో కూడిన సత్యం ఉంది.

మానసిక ఒప్పందము అంటే మన మెదడుతో విశ్వాసము కలిగి ఉండి ప్రయత్నము చేయుట. అది పనిచేయదు విశ్వాసము అనేది మన ఆత్మలో నుంచి రావాలి నూతన పరచబడని మెదడు (మనస్సు) ఆత్మ సంబంధమైన విషయాలతో యుద్ధం చేస్తాది. హొదేవుని యొక్క ఆ వాక్యం ప్రత్యక్షతో మన మెదడు నూతన పరచబడాలి. రోమా 12 : 2

## విశ్వాసము లేదా బ్రమ :

దేవుని యొక్క వాక్యం ఏమి వాగ్ధనం చేసినను దానిని మనం సంపూర్ణముగా నమ్మే హక్కు మనకు ఉంది, గాని అది దాని యొక్క పరిది దాటి వెళ్ళినప్పుడు మనం బ్రమలో పని చేస్తూ ఉండవచ్చు.

వెబ్‌స్టర్ నిఘంటువులో బ్రమకు ఉన్న అర్థం ఏమిటంటే, నిజం అనుకొని నమ్ముట పరీక్షించకుండ ఋజువు లేకుండ హక్కుగా నమ్మడము, జరిగే సంభవాల మీద ఆధారపడుట, నచ్చినట్లు తీసుకొనుట, ఊహించుకోవడము, తలంచుకోవడము, మరియు అనుకోవడము. ఏది ఏమైనప్పటికి మనం పొందుకునే ప్రతిమాట (ప్రవచనము) దర్శనాన్ని జాగ్రత్తగా పరిశీలన చేయాలి. అది 100 (నూరు) శాతం దేవుని వాక్యం తో అనుసంధానము అయినదా ? మన ఉద్దేశాలు ఏమిటి, అది స్వచిత్తం నెరవేర్చుతుందా, వ్యక్తిగతమైన శరీరక కోరికలను తీరుస్తుందా మనకు కొన్ని హెచ్చరిక జెండాలు ఉన్నాయి. రోమాలో మనం ఏమి చూస్తాం అంటే రోమా 12 : 3

### మన వ్యక్తిగత శత్రువులను జయించుట :

విశ్వాసపు శత్రువులను జయించుటకు యేసయ్య రెండు తాళపుచెవులను యిచ్చారు. (1) ఉపవాసం ఉపవాసం దేవుని చేత ఎన్నికోబడినప్పుడు అది ప్రక ృతి సంబంధమైన జ్ఞానంను మరియు, మన యొక్క శరీరక కోరిక యొక్క నడిపింపును త ృణీకరించి ఆత్మీయ ఇంద్రియాలతో స్వేచ్ఛగా ముందుకు వెళ్ళుటకు తోడ్పడుతుంది.

### ప్రార్ధన :

దేవుని యొక్క వాక్యాన్ని చదివి ధ్యానించి దీనితో పాటు ప్రార్ధన చేసినప్పుడు ఆ యొక్క సమయము ఆయన స్వరం వినుటకు శ్రేష్ఠమైన సమయం. చాంద్ర రోగం పట్టిన బాలుని శిష్యులు ఎందుకు మేము స్వస్థపరచులేదని వారు యేసయ్యను ప్రశ్నించినప్పుడు అది వారి యొక్క అవిశ్వాసం అని యేసు జవాబు యిచ్చినారు. అందుకు ప్రభువు ఏమి చెప్పారంటే మత్తయి 17 : 20 ఆ తదుపరి వచనము లో తమ యొక్క అవిశ్వాసాన్ని పరిష్కరించుటకు ప్రార్ధన (దేవునితో సహవాసం) మరియు ఉపవాసమని రెండు తాళపు చెవుల ప్రాముఖ్యతను వివరించారు మత్తయి 17 : 21 ఇశ్రాయేలీయుల పిల్లలు తమ యొక్క వాగ్దన భూమిని పోగొట్టుకొనుటకు ఏ విధముగా యిష్టపడలేదా, మనం కూడా దేవుడు మన జీవితము లో ఉంచిన ఆశీర్వాదాన్ని మరియు గమ్యాన్ని పోగొట్టుకూడదని అనుకుంటాం. మరల హెబ్రీ గ్రంధకర్త పరిశుద్దాత్మ ప్రేరేపణతో ఏమి చెప్పారంటే హెబ్రీ 3: 12,19

### విశ్వాసము యొక్క పురోగతి :

ప్రతి మనిషి పరిగెత్తగలడు గాని పరుగు పందెములో పరిగెత్తె ముందు సరిగా పరుగు పెట్టే విధానము ఉపిరి పీల్చుకొనే విధానము సరిగా నేర్చుకోవాలి, వారు కాలగమనములో తమ యొక్క బలాన్ని అభివృద్ధి పరచుకోవాలి. ప్రతి రోజు అనేక గంటల తరబడి పరుగుపెట్టుచూ ఉండు తమ శరీరాలను సరియైన రీతిలో బలపరచుకొంటూ, పరుగు పందెమునకు సిద్ధమైనంత వరకు ప్రతీరోజు పరుగెత్తుతూ ఉండాలి. దేవునికి మన యొక్క విశ్వాసపు స్థాయి ఏమిటి తెలుసు మన కుటుంబాలను విడిచిపెట్టి దూరదేశాలకు వెళ్ళమని ఆయన చెప్పుట ఆయన మనలను నడిపిస్తాడు. ఆయన మాటకు విధేయత చూపించి ముందుగా మనం, మన ప్రక్క యింటికి గాని లేదా సొంత కుటుంబము దగ్గర కి వెళ్ళాలి.

### యెరుషలేము, యూదయ, సమరయ :

యేసు ప్రభువు ఒక ఆసక్తి కరమైన సంగతిని చెప్పారు ఆపో 1 : 8 ఈ యొక్క వచనములో మనం పురోగతిని చూడవచ్చు యెరుషలేము మన యింటికి సాదృశ్యము యూదయ మన ప్రభావితము చేసే ప్రాంతాలు మన పాఠశాల కార్యలయము, ఇరుగు పొరుగువారు

### సమరయ :

సమరయ అనేది చాలా ఆసక్తికరమైనది ఎందుకంటే యూదా ప్రజలకు, మరియు సమరయులకు మధ్య శత్రుత్వము ఉంది. సమరయులు మిశ్రత జనాంగముగా బట్టి యూదులు వారికన్న గొప్పవారని భావించేవారు యూదులు సమరయులు మిశ్ర జనాంగముగా బట్టి యూదులు వారికన్న గొప్పవారని బావించేవారు యూదులు సమరయకు వెళ్ళుట అనేది దీనత్వము తోకూడిన అనుభూతి అయినప్పటికి వారుగాని అక్కడ పరిచర్య చేస్తే భూమిమీద అంత ద్వారాలు తెరువబడతాయి. మన విశ్వాసపు కొల పరిమాణాన్ని మనం ఉన్నచోట నుంచే మొదలుపెట్టాలి. ఆ తదుపరి దేవుని స్వరం విని దేవుడు చెప్పినట్లు చేయాలి. మనజీవితములో ప్రభావితము చేయగలిగిన మనుష్యులతో జాగ్రత్తగా ఉండవలసిన ప్రాముఖ్యతను దావీదు వివరించారు కీర్తన 1 : 1-3

ఈ అధ్యాయములో పురోగతి లేని స్థితిని గమనించండి మొదట ఒక వ్యక్తి దుష్టులతో (దేవుని ఎరగని జనాలతో) నడుస్తారు ఆ తదుపరి ఆగి వాళ్ళతో నిలబడతాడు. చివరగా వారితో కూర్చుని సహవాసం చేస్తారు.

విశ్వాసము లోనే మనం నడుస్తుండగానే అది ప్రకృతి సంబంధము గాని, ప్రకృతి మండలములో పనిచేయు మనుష్యులనుంచి మనలను వేరు చేస్తాది. అయినను మనం వారితో సంబంధము గలిగి ఉండి శ్రద్ధ వహించి వారిని చేరలేము. అయినప్పటికి వాళ్ళ జీవన శైలిలో పాలుపంపులు పొందక వారియొక్క ఆలోచనలతో యిక మీదట ఏకిభవించము. దానికి బదులుగా మన జీవితము లో తుది విశ్వాసముతో నిలిచే జీవితముగాఉంటుంది

## మీ పునరాలోచనరకై కొన్ని ప్రశ్నలు

1. మీ యొక్క విశ్వాసాన్ని ఆటంకపరచే 3వ శత్రువు గురించి వ్రాయండి?

2. వాటియొక్క పరిష్కారాన్ని మీరు ఏ విధముగా పొందుకున్నారు ?

# 8. వచ్చి, ఈ నీళ్ళమీద నడువు

## పరిచయము :

వచ్చి నాతో కూడా నీళ్ళమీద నడువు అని శక్తివంతమైన పాఠము ఉంది. పేతురు నీళ్ళమీద నడిచారు. గాని ఎప్పుడైతే తనలోనికి అనుమానాన్ని అనుమతించాడో అప్పుడు అతను ఓడిపోయాడు కాని ప్రభువా నన్ను రక్షించమని కేకలు వేసాడు. వెంటనే యేసయ్య తన చేతిని చాపి పట్టుకొని పేతురును రక్షించాడు మరల పేతురు నీళ్ళమీద నడుచుట ప్రారంభించాడు, వాక్యం యిలా అయినదని చెప్పినప్పుడు పేతురు యేసయ్యతో కలసి ఆ దోనె చుట్టు నడిచారని ఊహించుకుందాము ఒకసారి పేతురు తాను నీళ్ళమీద నడవగలడని తెలుసుకొని నప్పుడు ఇక ఆగుటకు యిష్టపడడని నేను ఖచ్చితముగా నమ్ముచున్నాను.

దేవుడు ఎంతో నమ్మదగినవాడు మనం ఎప్పుడైతే విశ్వాసముతో అడుగు ముందుకువేస్తామో ఆయన మనతోకూడ పనిచేస్తాడు. మార్కు సువార్తికుడు ఏమి వ్రాసాడంటే మార్కు 16 : 19,20 అపోస్తులుడు అయిన పౌలు ఏమి వ్రాసారంటే ఎఫెసీ 1 : 17-19 ఇది మన విశ్వాసము కనపరచ వలసిన సమయము మనం అసాధారణమైన నీళ్ళమీద అడుగు వేసి, మన చుట్టూ ఉన్న ప్రపంచానికి దేవుని యొక్క గొప్పతనాన్ని కనపరచాలి.

## నీళ్ళమీద నడుచుట :

మత్తయి 14 :22-27 యేసు రమ్మని చెప్పెను మత్తయి 14 : 28-33 విశ్వాసానికి ఎంత అద్భుతమైన ఉదాహరణ యిది. పేతురు తన యొక్క విశ్వాసాన్ని ఖచ్చితముగా క్రియలలో పెట్టాడు యేసు రమ్మని చెప్పగానే (పేతురు ఆ మాట విని దోనెలో నుంచి బయటకు వచ్చి యేసు వైపు నడవసాగెను) అతడు నీళ్ళమీద నడచుచున్నాడు. అప్పుడు ఏమైంది? యేసు మీద నుంచి తన దృష్టిని తీసివేసి చుట్టూ ఉన్న గాలి, తుఫానులను, అలలను చూడసాగాడు అతడు అసాధారనమైన మండలములో నుంచి ప్రక ృతి మండలములోనికి దిగజారాడు వెంటనే అతను మునిగిపోసాగాడు గాని ఒక మంచి పనిచేసాడు. యేసయ్య నన్ను రక్షించు అని బిగ్గరగా కేకవేసాడు యేసు అతని చెయ్యి పట్టుకొని అల్పవిశ్వాసి ఎందుకు సందేహిస్తున్నావని ప్రశ్నించాడు, అనుమానం అనే పదానికి గ్రీకులో డిస్టొజో అనే పదము ఉపయోగించబడినది ఈ పదము యొక్క అర్థం, రెండు మార్గాలు / ఆలోచనల మీద నిలబడుట పేతూరు యొక్క ఆత్మ నేను నీళ్ళమీద నడవగలను అని చెప్పుచుంటే అతని యొక్క మనస్సు నీవు మునిగిపోతున్నావు అని చెప్పుచున్నది.

పేతురుకి ఊగిసలాడే ఆత్మ ఉంది. అతనికి రెండు మనస్సులు ఉన్నాయి, ఎందుకు సందేహిస్తున్నావని యేసయ్య పేతురును గద్దించారు. పేతురు అనుమానించలేదు గాని ఒక దానిని ఎన్నుకోవాలి.

ఇది మనకు ఎంత అద్భుతమైన మాదిరిగల ఉదాహరణ మన మట్టుకు మనం పేతురుతో పోల్చుకోవచ్చు ఆయన ఖచ్చితముగా సంపూర్ణముగా లేడు మనం కూడా పేతురువలె బలమైన విశ్వాసము ఉన్నప్పుడు దొనె విడిచి నీళ్ళమీద అడుగు వేయవచ్చు కాని కావలసినది ఏమిటంటే విశ్వాసముతో ఊగిసలాడకుండా పరిస్థితులు ఏమై ఉన్నాయో వాటి ప్రకారము గాక యేసయ్య మనకు ఏమి చెప్పుచున్నారో దానిని కొనసాగించాలి. మనం భయముతోను అపజయముతోను పక్షపాతం చెందకుండా ఇది మంచి ఉదాహరణ.

## దేవుడు వంటి దృడమైన విశ్వాసము కలిగి యుండుట :

అనేకమంది క్రైస్తవులు ఆత్మీయ నులివెచ్చని స్థితిలో జీవిస్తు స్థిరపడి పోయారు విశ్వాసము లేకుండ తమమట్టుకు తాము జీవితము లో ఎదుర్కొనే శోధనలు బాధలకు బాధితులై దేవుని చిత్తం ఏమి జరిగాలో అది అవుతుందనే భావనతో జీవితము ఉంటారు. వారు దేవుని తో కూడా ఏలుబడి చేస్తు రాజ్య పరిపాలన చేయుటకై సృష్టించబడినాము, అని అర్ధము చేసుకోరు వారికి భూమి మీద ఉన్న సమస్తముపై అధికారం యివ్వబడినది అని తెలియదు ఆవగింజంత విశ్వాసము ఉంటే పర్వతములు కూడా వారికి లోబడవలెనని యేసు చెప్పెను. తప్పుడు బోధలు బట్టి మంచి చెడ్డలు యొక మిశ్రమము వారి జీవితములో ఉండుటకు అనుమతించరు గాబట్టి మన కాలంలో లవోదికియ యొక్క ఆత్మ సంఘాన్ని పరిపాలించు చున్నది.

ప్రకటనలో మనం ఏమి చదువుతాము అంటే ప్రకటన 3 : 14-16 అనేక మంది సంఘానికి క్రమము తప్పకుండా నమ్మకముగా వస్తారు గాని దేవుడు వారి జీవితము లో కలుగచేసుకోవాలని ఎప్పుడు ఆశించరు వారు ఎప్పుడు ప్రకృతి సంబంధమైన దీవెను విడచి అసాధారణమైన ఈ నీళ్ళమీద నడువరు. మన యొక్క విశ్వాసములో రోషము కలిగి జీవించడము మనం నేర్చుకోవాలి.

## కొండలను సహితము కదలించు ప్రభువు కలిగిన విశ్వాసము

దేవుడు కలిగియున్నటువంటి అదే విశ్వాసము గలిగి ఉండమని యేసయ్య తన శిష్యులకు బోధించారు అదేరకమైన విశ్వాసముతో నీవు నేను ఈ రోజే పనిచేయాలని ఆయన కోరుకుంటారన్నాడు.

మార్కు సువార్తలో యేసు ప్రభువు జీవితములో జరిగిన ఒక సంఘటన మనం చదువుతాము, ఆయన ఆకలితో ఒక అంజూరపు చెట్టు వద్దకు ఫలము తినుటకు వెళ్ళి దాని యందు ఏ ఫలము కనుగొనలేదు. మార్కు 11 :14మార్కు సువార్తకుడు దానిని కొనసాగించు మార్కు 11 : 20-24 ఈ యొక్క ఉదాహరణ నుండి దేవుని కలిగిన అదే రకమైన విశ్వాసము ద్వారా అనేక విషయాలను మనం నిర్ధారణ చేసుకొనవచ్చు. యేసు ప్రభువు చాలా స్పష్టంగా ఎవ్వరును ఎన్నడును తినకుందురు గాక అని చెప్పెను, ఆయన తన విశ్వాసమును బిగ్గరగా పలుకగా ఆయన శిష్యులు దానిని వినినారు.

ఆ సాయంత్రము ఆ చెట్టునొద్దకు రాగా అది యేసు చెప్పినట్లు గానే వారికి కనబడెను. ఎవ్వరు యేసు చెప్పిన దానికి అభ్యంతరము చెప్పలేదుగాని జరుగబోయే దానికోసం యేసయ్య సందేహపడలేదని మనకు తెలుసు.

యేసయ్య ఆ అంజూరపు చెట్టు తో మాట్లాడిన 24 గంటల లోపుగా ఆ వృక్షము చనిపోయినది. యేసుప్రభువు పలికిన క్షణమే మరణం వేరు నందు ప్రారంభమైనది గాని అదికనబడటానికి కొంత సమయము పట్టెను.

శిష్యులు యేసు చేసిన పనికి ఆచ్చర్యపడినప్పుడు యేసయ్య అంజూరపు చెట్టు కోసం మాట్లాడలేదు గాని, ఆయన విశ్వాసము గురించి బోధించెను. ఆయన దేవుని యందు విశ్వాసము ఉంచమని, దానిని హత్తుకొని దాని ద్వారా అద్భుతాలు చేయమని ప్రొత్సహించెను.

గమనించండి శిష్యులు యేసయ్య వెనుక నిలువబడి ఆయన చేసిన పనికి భయపడుతూ ఆశ్చర్యపడాలని ఆయన కొరకు లేదుగాని, ఆయన తో కలసి అద్భుతాలు చేయాలని కోరుకున్నారు.

## దేవుడు కలిగి ఉన్న విశ్వాసము వంటి విశ్వాసమునకు ఉదాహరణలు :

### దావీదు మరియు గొల్యాతు :

పాత నిబంధన గ్రంధము దేవుడు గలిగి యున్నటువంటి విశ్వాసము తో పనిచేయు మనుషుల ఉదాహరణతో నిండి ఉంది. దావీదు తాను కాయచున్న మందను విడిచి వచ్చి నప్పుడు ఇశ్రాయేలు సైన్యం అంత ఒక మనిషితో ఆటంకపరచబడుతుంది. ఆ మనుష్యుడు మహానీయుడు అయినప్పుడు సహజముగా చూచుటకు భయంకరముగా ఉన్నప్పుడు దావీదు యొక్క విశ్వాసము తో నిండిన మాటలను చూడుడి. దావీదు విశ్వాసము తో మాట్లాడును : గొల్యాతు యొక్క గర్వము తో కూడిన సవాలును విని, అది ఇశ్రాయేలు ప్రజల మీద ఏ విధముగా ప్రభావము చూపించినదీ దావీదు చూచినప్పుడు అతడు ఏమని చెప్పెను 1 సమూయేలు 17 : 26 అతని సహోదరులు అతని కి వ్యతిరేకముగా ఉన్నారు. శత్రువులు ఎంత భయపెట్టుచున్నప్పటికీ దావీదు ప్రకృతి సంబంధముగా స్పందించడానికి యిష్టపడలేదు. ఆయన భయపడుటను తిరస్కరించాడు. దావీదు యొక్క అన్నలు ఎంతగానో ఆలొచించి ఆ పరిస్థితిని దావీదు కన్న చక్కగా అర్ధము చేసుకొని దానికి తోడు వారు భయపడి గుంపుతో పాలిభాగస్థులు కాబట్టి మరియు వారు దావీదు బాదపడలేనందుకు ఆగ్రహము తెచ్చుకొని ఆయన మీద తిరుగుబాటు చేసి నిందించారు. 1 సమూ 17 : 28 దావీదు విశ్వాసము తో మాట్లాడుచున్నాడు గాని, అతని సహోదరులు తప్పుగా అర్ధముచేసుకొని అతడు గర్వముతో హృదయపు చెడుతనం తో మాట్లాడుతున్నాడని నింద వేసారు. దావీదు కుటుంబము అతని కి విరోధముగా ఉన్నప్పటికి అతను ఆగిపోలేదు. రాజైన సౌలు దావీదుకు వ్యతిరేకముగా ఉండెను, దావీదు సౌలు వద్దకు తీసుకొని రాబడగా దావీదు సౌలు తో ఇట్లనెను 1 సమూ 17:32-37 సౌలు దావీదు తో నీవు బాలుడవు మరియు నీవు చిన్ననాటి నుంచి యుద్ధభ్యాసమును చేయలేదని చెప్పెను.

**దావీదు విశ్వాసమునందు నిలువబడెను :**

దావీదు యొక్క విశ్వాసము ఎంత బలమైనది అంటే అతడు వెళ్ళి గొల్యాతును ఎదురించుటకు రాజైన సౌలును ఒప్పించెను. ఒకవేళ దావీదు ఓడిపోతే దాని యొక్క అర్థం ఏమిటి అంటే ఇశ్రాయేలియుల దేశం అంతా ఓడిపోయి వారికి బానిసలు అయినట్లు గాని దావీదు విశ్వాసంలో పట్టు విడువక, ముందుకు కొనసాగి తన విశ్వాస ఒప్పుకోలను ఇశ్రాయేలీయుల యెదుట, మరియు పిలిష్తీయులు ఎదుట ప్రదర్శించి ప్రకటించెను. మరియు గొల్యాతు దావీదు ప్రకటించిన రీతిగానే చంపబడెను.

1 సమూ 17 :45-47 ఈ యొక్క సంఘటన నుంచి మనం ఏమి నేర్చుకోవచ్చు?

1. దేవుడు కల్గి యున్నటువంటి విశ్వాసాన్ని ఎవరు ఆపలేరు.

2. దానిని కుటుంబం మరియు స్నేహితులు కూడా అర్థం చేసుకోలేరు

3. నాయకత్వం దీని అర్థం చేసుకోలేదు. గాని దావీదు దేవుని ఎరిగినవాడు అతడు గొర్రెలు కాయు చుండగానే దేవుని యందు విశ్వాసాన్ని బలపరచుకొని గొర్రెలను సింహాలు మరియు ఎలుగుబంటి నుండి కాపాడాడు. దావీదు దేవుని చేత సిద్ధం చేయబడిన మనుష్యుడు అతడు దేవుడు కల్గినటువంటి విశ్వాసంతో నడువగా పిలిష్తీయులు ఓడిపోయారు?

గొల్యాతు ఓడిపోయాడు గాని మనము పిలిష్తీయులు కోసం వినే ఆఖరు సంగతి అది కాదు వారు మరలా మరలా బలాన్ని పుంజుకొని దేవుని ప్రజలకు వ్యతిరేకంగా వచ్చారు.

## బయల్పె ఆజీమాను యొద్ద దావీదు :

అనేక సంవత్సరములు గడచిన తర్వాత దావీదు మూడవసారి అభిషేకించబడి ఇశ్రాయేలియుల అంతటిని పరిపాలిస్తున్న సంగతి ఫిలిష్తీయులు విని దావీదు మీదికి యుద్ధానికి వచ్చిరి. వాళ్ళు ఇశ్రాయేలీయులు దేశం మీదకు రాలేదు గాని దావీదుకు వ్యతిరేకంగా వచ్చిరి వారికి దావీదు యొక్క అభిషేకం మరియు బలం తెలుసు కాబట్టి దావీదును నాశనం చేయాలి అని అనుకున్నారు. మనం రెండవ సమూయేలు పుస్తకంలో ఏమి చదువుతాము అంటే 2 సమూయేలు 5 : 17-20 బయల్పెరాజీమను అనే పేరుకు

అర్థం ఏమిటి అంటే విడుదుల నిచ్చు దేవుడు (మార్గములు అడ్డుగా ఉన్న దాన్ని తొలగించి మార్గము సరాళము చేయు దేవుడు) దావీదు ఒక యోధుడుగా ఉండి అతనికి విడుదల నిచ్చు దేవుడు ఎవరో తెలుసు అతనికి బలమైన, రోషము కలిగిన విశ్వాసము కలిగి తన శత్రువుల మీద యుద్ధం చేయుటకు భయపడలేదు.

శత్రువులు మనలను అన్నివైపుల నుండి చుట్టి ముట్టి దాడి చేయవచ్చు. దారిద్ర్యం, క్రుంగుదల,

నిరాశ వంటి ఆత్మలు మన మెదడులో మన ఆత్మపై దాడిచేయవచ్చు. మన జీవితంలో అనుమానం అవిశ్వాసము నొప్పి మరియు వ్యాధి కల్గించు ఆత్మలు పిలిష్తీయులుగా ఉండవచ్చు. మనము ఇప్పుడు రోషము కలిగిఉండి విడుదల ఇచ్చు దేవుడ్ని మన జీవితంలో గుర్తు యెరుగవలసిన తరుణమిది.

## కాలేబు మరియు యెహోషువ :

వాగ్ధాన భూమిని చూచుటకు పంపబడిన వేగుల వారిలో కాలేబు, యెహోషువ కూడా ఉన్నారు. వారు తమ యొక్క విశ్వాసంలో రోషము కలిగిఉన్నారు.

ఇతర వేగుల వారు శత్రువుల యొక్క బలము బట్టి మరియు ఎత్తును బట్టి భయంతో మాటలాడుచుండగా వీరిరువురు వారందరికి మరియు ప్రజల యొక్క ఇష్టానికి వ్యతిరేకంగా నిలువబడిరి వారి యొక్క బలమైన విశ్వాసంతో నిండియున్న మాటలు ఏమిటి? 2 సంఖ్యా 14 : 7-9 ఆ దినము అనేక వేలమంది ప్రజలు దేవుని యొద్ద బాలుడి ఆయన మాటకు విదేయత చూపించుట నిరాకరించాలి ఆ తదుపరి నలభై సంవత్సరాలలో అతి పెద్ద అరణ్యంలో చనిపోయెను గాని యెహోషువ మరియు కాలేబు వాళ్ళ మాటల నేరవేర్పునకు చూపించుటకు

## షద్రకు, మేషాకు, అబెద్నాగో :

మనము షద్రకు, మేషాకు మరియు అబేద్నగో వైపు చూద్దాము వారు పరాయి దేశములో బానిసలుగా వచ్చినను వారు అక్కడ అత్యధిక మైన ఆధిక్యతకు కల్గిన స్థానానికి వెళ్ళిరి ఎప్పుడైతే అబెఆరాధించమని ఆజ్ఞ బయలు దేరిందో వారు దానికి నిరాకరించిరి. వారు రాజునొద్దకు తీసుకురాబడి రాజును ఆరాధించమని ఆజ్ఞాపించబడి లేని యెడల భయంకరమైన అగ్ని గుండములోనికి వేయబడతారు అని తెలియబడిరి దాని 3 : 16-18, 24-26,28 షద్రకు, మేషకు, అబేదగ్రోలకు ఎంత బలమైన విశ్వాసం ఉంది అంటే దాని నిమిత్తం చావుటకు కూడా సిద్దపడ్డారు . ఏది ఏమైనప్పటికి వారు అగ్ని గుండం నుంచి విడిపించబడతారని విశ్వాసం ఉంచిరి అని ఆ ప్రకారమే ఆయెను.

## అడుగుడి -వెదకుడి - తట్టుడి. :

విశ్వాసులు నిరంతరము బలమైన దోషము కల్గిన విశ్వాసాన్ని అభివ ృద్ధి చేసుకుంటూ ఉండాలి. హొయేసుక్రీస్తు వారి యొక్క ఆజ్ఞలు ఏమిటి ? లూకా 9 :10 గమనించండి అడగడం అనునది మొదటి మెట్టు దేవుని యొక్క చిత్తం అని అనుమానం లేకుండా తెలుసుకొని దాని ప్రకారంమని చేయుటకు దేవుని యొ్కు నడిపింపు ఉన్నపుడు మనము విశ్వాసంలో ముందుకు వెళ్ళి మన జవాబు వచ్చు వరకు తడుతూ ఉండాలి. "ఏది జరిగితే అది అవుతుంది" కాదు కాని మనం ఏది అయితే ద ృడంగా నమ్ముతామో అది మన జీవితాన్ని మరియు చుట్టూ ఉన్న లోకాన్ని మారుస్తుంది. మన విశ్వాసం విడుదల చేయుటకు మూడు మెట్లు ఉన్నది :

1. దేవుని యొక్క వాక్యాన్ని విని నమ్ముటకు మొదటి మెట్టు.

2. ఆ యొక్క వాక్యాన్ని మన నోటితో పలకడమే రెండవ మెట్టు.

3. ఆ యొక్క క్రియ రూపములో మూడవ మెట్టు.

## లోగోస్ మరియు లేమా :

పౌలు రోమా పత్రికలో ఏమి రాశాడు దేవుని యొక్క వాక్యము మన ఆత్మలో విశ్వాసాన్ని కలుగచేస్తుంది. దేవుని యొక్క వాక్యాన్ని వినుట ఉండడం ద్వారా వలన ఆత్మలో విశ్వాసం అభివృద్ధి చెందుతుంది.వాక్కు అనే పదం గ్రీకు భాషలో రెండు అర్ధాలలో తర్జుమా చేయబడింది.

డబ్ల్యు ఇ.లైయిన్ నూతన నిబంధన ఎక్స్‌పోజిటరీ డిక్షనరీలో దేవుడు పలికిన మాట లోగోస్ అంటే బయలు పరచబడిన దేవుని చిత్తము అది దేవుని యొక్క ఉచ్చారణ కూడి దేవుడు చిత్తాన్ని బయలు పరుస్తుంది. ఈ యొక్క నిర్వచనం బట్టి మనము బైబిల్ దేవుని యొక్క చిత్తాన్ని తెలియ పరుస్తుంది అని అది దేవుని యొక్క లోగోస్ అని చెప్పవచ్చు లోగోస్ అనునది సామాన్య వాక్యము యోహాను 1 : 10 అధ్యాయంలో మనం ఏమి చదువుతాము అంటే యోహాను 1 :1 ఇదే వాక్కును మనము గ్రీకు పరమైన లోగోస్ బట్టి చదువ వచ్చు ఆదియందు లోగోస్ ఉండును లోగోస్ దేవుని యొద్ద ఉండెను, లోగోస్ దేవుడై యుండెను.

యేసు ప్రభువే ఆ వాక్కు ఆయనే బయలపరచబడిన దేవుని చిత్తం. డబ్ల్యు.ఇ.లైయిన్ రేమా అనే గ్రీకు పదానికి ఈ విధంగా నిర్వచనం చెప్పెను. రేమా అనేది పలుకబడిన మాటను సూచిస్తుంది. ఏదైతే ఉచ్చరించబడిందో వృదా వ్రాతలో వాడబడిందో ! ఎఫెసీ 6 : 17 అధ్యాయం ప్రకారం రేమా అనే మాట ఉపయోగించబడిన మరొక ఉదాహరణ ఎఫెసీ 6 : 17 మరియు రక్షణయు, శిరస్త్రాణమును దేవుని వాక్యము (రేమా) ను ఆత్మ ఖడ్గమును ధరించుకొనుడి పరిశుద్ధాత్మ దేవుడు రాయబడిన దేవుని వాగ్గాన్ని మనకు వ్యక్తిగతంగా బయలు పరచినపుడు అది మనకు రేమా అవుతుంది ఎఫెసీ 6:17 అద్యాయములో రేమా ఏమిటి అంటే మనకు వ్యక్తిగతంగా మరియు స్పష్టంగా దేవుని బయలు పరిచిన మాట

## విశ్వాసం అనే వరం :

### గమనించండి :

ఈ యొక్క పుస్తకంలో విశ్వాసం అనే వరం విపులముగా వ్రాయలేదా దాన్ని పరిశుద్ధాత్మ వరములతో అసాధారణంగా జీవించడం అనే పుస్తకంలో వ్రాశాడు.

విశ్వాసము అనే వరము అంటే ఒక ప్రత్యేకమైన సమయానికి మరియు ప్రత్యేకమై ఉద్దేశ్యం కొరకు అనుగ్రహించబడిన అసాధారణమైన విశ్వాసము ఒక పనిని జరిగించుటకు బహుమతిగా ఇవ్వబడిన శక్తి.

ఒక పనిని ఏవిధంగా జరిగించారో దేవుడు బుద్ధి వాక్యముల ద్వారా తెలియచేస్తే, ఆ పనిని దేవుడు చెప్పిన విధంగా ధైర్యంగా జరిగించుటకు మన విశ్వాసం మరిన్ని మండిస్తుంది. విశ్వాస వరం

అనునది మన జీవితంలో సామాన్యమైన భాగంగా మారాలి మొదట దేవుడు నుంచి ఆజ్ఞ పొందగానే ఆజ్ఞను జరిగించుటకు విశ్వాసము అనుగ్రహించబడుతుంది. అప్పుడు మనము లోబడతాము.

దేవుడు యొక్క వ్యక్తిగతమైన వాక్కు మన ఆత్మను తిరిగి జీవింపచేసి అది మనకు నిజమైన విశ్వాసాన్ని తీసుకొని వస్తుంది ఇక మీదట మనము ఆ మాటను నమ్ముటకు ఇబ్బంది పడుతూ అనుమానం పడనవసరం లేదు దేవుడు ఒక మాటను ఆత్మలో వాగ్దానం చేసినపుడు ఆయన యొక్క పూర్తి విశ్వసనీయత తో దేవుడు స్వయంగా ఆ వాగ్ధానం వెనుక నిలువబడ్డాడు అని మనకు తెలుసు. మనం అబ్రహామువలే మారుతాము రోమీయులకు 4: 21 దేవుని మహిమపరచి, ఆయన వాగ్దానము చేసినదానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి విశ్వాసమువలన బలమునొందెను. మనం యిర్మియా ఈ విధంగా ధైర్యంగా చెప్పుతాయి

***(యిర్మియా 32: 17)***

యెహోవా, ప్రభువా సైన్య ములకధిపతియగు యెహోవా అను పేరు వహించువాడా, శూరుడా, మహాదేవా, నీ యధిక బలము చేతను చాచిన బాహువుచేతను భూమ్యాకాశములను స జించితివి, నీకు అసాధ్యమైనదేదియు లేదు. దేవుని యొక్క మాట మన జీవితంలో ఖచ్చితంగా జరుగుతుంది అని మనకు అనుమానం లేకుండా తెలుసు.

యెషయా ఏమి వ్రాసాడు అంటే

***(యెషయా 55 : 8)***

నా తలంపులు మీ తలంపులవంటిని కావు మీ త్రోవలు నా త్రోవలవంటిని కావు ఇదే యెహోవా వాక్కు ఆకాశములు భూమికిపైన ఎంత యెత్తుగా ఉన్నవో మీ మార్గములకంటె నా మార్గములు మీ తలంపులకంటె నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి. వర్షమును హిమమును ఆకాశమునుండి వచ్చి అక్కడికి ఏలాగు మరలక భూమిని తడిపి విత్తువానికి విత్తనమును భుజించువానికి ఆహారమును కలుగుటకై అది చిగిర్చి వర్ధిల్లునట్లు చేయునో ఆలాగే నా నోటనుండి వచ్చువచనమును ఉండును నిష్ఫలముగా నాయొద్దకు మరలక అది నాకు అనుకూలమైనదాని నెరవేర్చును నేను పంపిన కార్యమును సఫలముచేయును.

***(మార్కు 10: 27 )***

యేసు వారిని చూచిఇది మనుష్యులకు అసాధ్యమే గాని, దేవునికి అసాధ్యము కాదుబీ దేవునికి సమస్తమును సాధ్యమే అనెను.

# మీ యొక్క పునరాలోచనకై కొన్ని ప్రశ్నలు

1. దేవుని వాక్యము నుండి దేవుడు కలిగి ఉన్నటువంటి విశ్వాసంకు రెండు ఉదాహరణలు తెలియజేయండి ?

2. మన ఆత్మలో విశ్వాసం ఏ విధంగా విడుదల అవుతుంది ?

# 9. సంపూర్ణ శిక్షణా శ్రేణి%ఠి%మాలిక%ఠి

వ్యక్తిగత అధ్యయానికి -- బైబల్ తర్ఫీదు కేంద్రాలకి మరియు పాఠశాలకి , సండే స్కూల్ లకి, మరియు చదువుకునే గుంపులకు చాలా అద్భుతమైన శిక్షణా మాలిక ఇది. నా జనులు జ్ఞానములేనివారై నశించుచున్నారు.

***హెూషేయా 4:6***

అని హెూషేయా చెప్తున్నారు. దేవుడు మనకు ఏదైతే అనుగ్రహించారో వాటిని తెలుసుక్కోలేక చాలా మట్టుకు కోల్పోయాము. మనకు తెలియని విషయాలపైన మనము విశ్వాసము ఉంచలేము ఈ యొక్క సంపూర్ణ శిక్షణా మాలిక ఏ విధంగా తిర్చిదిధపదిందంటే మనము దేవుని రాజ్యంలో సంపుర్నమైన శక్తి తోను ఆరోగ్యముతోను జీవించగలము.

మనము బలమైన అద్భుతకర్యలు చేయు విశ్వాససముహముగా ఉండాలి. ఈ యొక్క సంపూర్ణ శిక్షణ మాలిక యొక్క ఉద్దేశము మన జీవితాలను శక్తివంతంగా పునాదులతోసహా వాస్తవికంగా మార్చుటకు.

***హెూషేయా4:12,13 12.***

నా జనులు తాము పెట్టు కొనిన కఱ్ఱయొద్ద విచారణచేయుదురు, తమ చేతికఱ్ఱ వారికి సంగతి తెలియజేయును, వ్యభిచారమనస్సు వారిని త్రోవ తప్పింపగా వారు తమ దేవుని విసర్జించి వ్యభిచ రింతురు. 13. పర్వతముల శిఖరములమీద బలులనర్పింతురు, కొండలమీద ధూపము వేయుదురు, సింధూరవృక్షముల క్రిందను చినారువృక్షముల క్రిందను మస్తకివ ృక్షముల క్రిందను నీడ మంచిదని అచటనే ధూపము వేయుదురుబీ అందువలననే మీ కుమార్తెలు వేశ్యలైరి, మీ కోడండ్లును వ్యభిచారిణులైరి.

ఈ యొక్క పాఠలను ఇదే వరస క్రమంలో చదవమని మిమ్మల్ని సుచిస్తున్నాము. నూతనముగా స ృష్టించబడిన స్వరూపము - క్రిస్తులో నువ్వు ఏమైయునవో తెలుసుకోవడము నువ్వు ఏ విధంగా ఉ

ండుటకు సృష్టించబద్ధవో తేలుసుకో మరల తిరిగి జన్మించడం అనే ఏమిటి ఈ నీతి యొక్క ప్రత్యక్షత విశ్వసులని వెదించే నింద, నేరారోపణ న్యూన్యత మరియు అనర్హత అనే ఆలోచననుంచి విడిపించి క్రీస్తు యేసు స్వరూపంలో ఉండుటకు తోడ్పడుతుంది.

## విశ్వసి కలిగి ఉన్న అధికారం -- ఓడిపోవడంను విడచిపెట్టి గెలవడం ప్రారంబించడం

వారు భూమిమీ ఎలుదురు అని దేవుడు చెప్పినప్పుడు అయన మనయజతిపట్ల ఉన్న తాన నిత్యసంకల్పాన్ని తెలియజేసారు. మీరు క్రొత్త ధైర్యముతో నడుస్తారు. మీ అనుదిన జీవితములో మరియు పరిచార్యలో మీరు సాతాను మరియు అతని శక్తులపై విజయంపొంది జయ జీవితాని జీవిస్తారు.

## అసాధారణముగా జీవించడం - పరిశుద్ధాత్మ వరాల ద్వారా

ఇది పరిశుద్ధతునితో ఒక నూతనమైన, లోతైన సంబంధాని కలిగిస్తుంది. ఇది మిమ్మలను పరిశుద్ధాత్మ “9” వరాలను ఉపోయోగించేవారిగా చేస్తింది. అత్యశాక్తితో ఈ వరాలను అపెక్షించి, పొండుకొని వాటిని మందిన్చాడం ద్వారా సాధారణమైన జీవితం జీవించడం ప్రారంబించండి.

## విశ్వాసం -- అసాధారణమైన జీవితం జీవించుట కోరకు

విశ్వసమండలలో ఏ విధంగా ముందుకు వేళ్ళలో నెర్చుకొండి దేవునికి బలమైనకర్యాలు ఏవిధంగా చేయగలము ప్రపంచామంటతికి దేవుని యొక్క గొప్పతనని చూపించుటకు విశ్వాసులు తమ విస్వాశాన్ని వెల్లడిచేసి అసాధారణమైన మండలాల్లో అడుగుపెట్టే సమయమిది.

## స్వస్తపరుచుటకు దేవుని ఏర్పాటు - దేవుని యొక్క స్వస్థత శక్తిని పొందుకోవడం మరియు పరిచార్యచేయడం

ఇది సరైన వక్యపునదిని వేసి స్వస్తతపరిచార్యను పొండుకోనుతకు లేదా పరిచర్యచేయుటకు మీ యొక్క విశ్వాన్ని విడుదలచేస్తుంది. నేడు స్వస్థత పరిచర్య చేయుటకు యేసయ్య మరియు అపోస్తుల యొక్క పరిచర్య విధానన్ని చూపిస్తుంది.

## స్తుతి మరియు ఆరాధన -- దేవుని యొక్క అరధికుడిగా మారుట

స్తుతి మరియు ఆరాధన కొరకు దేవుని నిత్య ఉద్దేశాని బయలుపరుస్తుంది. బైబిల్లో ఉన్న ఆహ్లాదకరమ్కైన ఉనత స్తుతి అనుభవాలను పొండుకోనుతకు విస్వసులను విడుదల చేస్తుంది. లోతైన ఆరాధనలో అద్భుతమైన దేవుని సన్నిదిలోకి ఏవిదంగా ప్రవేసిచలో మనకు భోదిస్తుంది.

## మహిమ -- దేవుని యొక్క సన్నిధి

ఎంత అద్భుతమైన దినాలలో మనం జీవిస్తున్నంమో ! మనము దేవుని యొక్క మహిమను అనుభవిస్తున్నాము అయన మన చుట్టూ ప్రత్యక్షమవుచున్నారు. ఈ యొక్క మహిమ ఏంటో దానిని ఏదిధంగా అనుభావించాగలమో తెలుసుకోనిడి.

## అద్భుతమైన సువర్తికరణ -- ప్రపంచాన్ని చేరుటకు దేవుని యొక్క ప్రణాళిక

మనము అపోస్తుల కార్య గ్రంధములో చెప్పబడినరితగా మన జీవితములో కూడా స్వస్తతల, అద్భుతసూచక మహాక్కర్యాలు అనుభావించగలము. మన ద్వారా అద్భుతమైన సువర్తికరణ జరుగత ద్వారా ఈ అంత్యకలదినములో పంట్టాను సమకూర్చడంలో మనం పలిబాగాస్తులం అవ్వగలం.

## ప్రార్ధన -- పరలోకాన్ని భూమిపైకి తీసుకొని రావడం

పరలోకంలో ఉన్న విధముగని భూమిపై దేవుని చితాన్ని ఏ విధంగా జరిగించాలో తెలుసుకోనుడి. విజ్ఞాపన, వాక్యాన్ని ప్రార్దించుటవలన,విశ్వాసముతో అంగికరించి ప్రార్దించుటవలన విరు మీ యొక్క జీవితాన్ని మరియు ప్రపంచాన్నికుడా మార్చగలరు.

## విజయవంతమైన సంఘం -- అపోస్తుల కార్యముల గ్రంధము నుండి

హొఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని యేసు చెప్పెను. అపోస్తుల కార్య గ్రంధాలలో అది సంఘం ఏవిధంగా పనిచేస్తందో అనే విషయాలను చదివి నేడు సంఘుము అద్భుత సూచక మహాత్కర్యలను ఏవిధంగా సంపదిన్చాగాలమో మనం నేర్చుకుంటాము.

## పరిచర్య వరాలు - అపోస్తులు, ప్రవక్తలు, సంఘకపరి, సువర్తికులు, ఉ
## పదేశకులు.

యేసయ్య మనిషులకు ఈవులను అనుగ్రహించెను. ఈ వరాలు సంఘంలో కలసిగాట్టుగా ఏవిదంగా ప్రావహిస్తాయో మరియు ప్రజలను దేవుని సేవకు ఏవిధంగా సిద్దపరుస్తాదొ తెలుసుకోండి. మీ జీవితం పై ఉన్న దేవుని ప్రణాళికను అర్ధం చేసుకోండి.

**మనం జీవించడానికి మాదిరి - పాతనిభంధనలోనుండి**

విషయముకు సంబంధించిన అధ్యాయములో దేవుని ఐశ్వర్యవంతమైన పునాది సత్యాలు వాస్తవికంగా కనబడుతాయి.పాతనిభందనలో ఉన్న రాబోయే మెస్సియ గుర్చ్చిన ప్రవచనాలు, పండుగలు, బాలి అర్పణలు మరియు అద్భుతాలు దేవుని యొక్క నిత్యప్రనలికను బయలుపరుస్తున్నది.

ఎ.ల్ మరియు జాయిస్ గిల్ యొక్క పుస్తకాలు

రాజ్య పరిపాలనే గమ్యముగా కలిగి ఉన్నం ! యేసునమములో

మోసం పైన విజయం

అధ్యయనం మార్గదర్శకాలు

దోషము నుండి విడుదల వెల్లడైయే మహిమ

ఈ యొక్క అధ్యయనం మార్గదర్శకాలు, పుస్తకాలన్నియు

www.gillministries.com నుంచి డౌన్లోడ్ చేసుకోండి